



# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక

కర్నూలు సంపుటి : 03, సంచిక : 360 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ ఆదివారం -06- సెప్టెంబర్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,





శివసూర్య

విలేకర్లు కావలెను

కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

ఎడిటర్ : బి. శివరాముడు

9494741301, 9346185399.


## టీచర్ స్థానాన్ని మరో టీచర్ తోనే

# భర్తీ చేయగలం

### సీఎంగా మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేశానని వెల్లడి

- ★విజయవాడలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు
- ★టెక్నాలజీ పెరిగినా గురువు స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని స్పష్టం
- ★చిన్నప్పుడు టీచర్ చేతిలో దెబ్బలు తిన్న విషయాన్ని గుర్తుచేసుకున్న సీఎం
- ★తల్లిదండ్రుల తర్వాత విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దేది గురువేనని వ్యాఖ్య



అమరావతి: రాష్ట్ర అభివృద్ధికి ఉపాధ్యాయ నియామకాలు అత్యంత కీలకమని, అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేశానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడలో మిగతా 2 లో

## అది విద్యా వ్యవస్థా లేక కార్పొరేట్ దోపిడీ వ్యవస్థా?

- : ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోతపై రేవంత్‌ను నిలదీసిన కవిత
- ప్రైవేట్ స్కూళ్లు విచ్చలవిడిగా దోచుకుంటున్నాయని కవిత ఆగ్రహం
- స్కూళ్ల ఫీజుల కట్టడికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపాటు
- విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నా రేవంత్ మౌనం వహిస్తున్నారన్న కవిత



హైదరాబాద్: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా సాగుతున్న ఫీజుల దోపిడీపై కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా మిగతా 2 లో




## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: పొన్నం ప్రభాకర్ డిమాండ్

- వెయ్యి రోజులుగా సభకు రాకుండా జీతం తీసుకుంటున్నారని ఆరోపణ
- కేసీఆర్ వైఖరికి నిరసనగా 6న ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా
- ధర్నాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను వివరిస్తామన్న మంత్రులు
- సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు

## ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ




- ➢పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ➢ఏజెన్సీ ప్రాంతాల్లో అవకాశాలు కాదు... అవగాహన లేకే వెనుకబాటుతనం

అమరావతి,: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా




## గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం: బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం

- ●మోదీ తెలివైన నాయకుడన్న బార్ట్ డె వెవర్
- ●మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య
- ●విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని

## రెండేళ్లలో ఉపాధ్యాయుల

# సమస్యలు పరిష్కరిస్తాం

### పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్



- ★విద్యాశాఖలో కీలక మార్పులు.. టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ
- ★బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- ★సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- ★పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ

హైదరాబాద్: రెండు సంవత్సరాలపాటు సహకరించి వెసులుబాటు కల్పిస్తే పీఆర్సీ, ఇంక్రిమెంట్ల వంటి ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. నిరుపేదల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టిన ఈ దశలో తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక దిక్సూచిలా నిలబెట్టడానికి ఉపాధ్యాయులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో మిగతా 2 లో




## ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు

- ●రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్టు అయ్యన్న ప్రకటన
- ●వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి

## లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి

### రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్

- 420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్
- మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. మిగతా 2 లో

## ఇచ్ఛాపురం ఇక

# 'గేట్‌వే ఆఫ్ ఏపీ'..

### అభివృద్ధిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన

- ●కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- ●సమీపంలోని ములపేట పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి
- ●ఇచ్ఛాపురం, పలాస ప్రాంతాల్లో రోడ్లు, ఆర్వోబీల నిర్మాణంతో మౌలిక సదుపాయాల కల్పన



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రవేశ ద్వారంగా (గేట్‌వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్) పేరొందిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మిగతా 2 లో




## ముదురుతున్న యుద్ధ మేఘాలు: సౌదీ అరేబియాకు 5 బిలియన్ డాలర్ల ఆయుధాల విక్రయానికి అమెరికా గ్రీన్ సిగ్నల్

- ఇరాన్, హూతీ రెబెల్స్ నుంచి సౌదీకి నిరంతరం ఎదురవుతున్న దాడులు
- సౌదీ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేసే దిశగా అమెరికా నిర్ణయం
- ఆయుధాల విక్రయంపై కాంగ్రెస్ కు ఇప్పటికే సమాచారమిచ్చిన ట్రంప్ ప్రభుత్వం

## బ్యాంకుల్లో భారీగా నగదు.. ఆర్‌బీఐ కీలక నిర్ణయం




- ●బ్యాంకింగ్ వ్యవస్థలో రూ.10.5 లక్షల కోట్ల మిగులు
- ●రూ.7 లక్షల కోట్లను వెనక్కి తీసుకోనున్న ఆర్‌బీఐ
- ●30 రోజుల రివర్స్ రెపో వేలం నిర్వహణ
- ●ఎన్నారైల నుంచి భారీగా డాలర్ డిపాజిట్లు

### సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?

## రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకుని సంబరాలు చేసుకుంటుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల తీరు 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్న చందంగా తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న పరిపాలనా విధానాన్ని, ఆయన పనితీరును ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాలమయంగా మారిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. హామీలు నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే, బాధ్యతారాహిత్యంగా కేసీఆర్ రాజీనామా చేయాలనడం విడ్డూరంగా ఉందన్నారు. రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదని, ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డేనని తేల్చిచెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఆవేదన, జీఓ 97 రద్దు, రైతాంగానికి నమ్మకమైన ఉచిత విద్యుత్ సరఫరా వంటి కీలక ప్రజా సమస్యలే ఎజెండాగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ గళమెత్తుతుందని తెలిపారు. సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పూర్తి దిశానిర్దేశం చేస్తారని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

### ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..

## వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మరోవైపు, నేడు (సెప్టెంబర్ 6) నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## టీచర్ స్థానాన్ని మరో టీచర్ తోనే భర్తీ చేయగలం

అమరావతి: రాష్ట్ర అభివృద్ధికి ఉపాధ్యాయ నియామకాలు అత్యంత కీలకమని, అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేశానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న అభ్యర్థులకు న్యాయం చేసేందుకు, న్యాయపరమైన చిక్కులను అధిగమించి మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, భక్తవత్సలం అనే గురువు చేతిలో తాను దెబ్బలు తిన్నానని చెప్పారు. అయితే, గురువుల వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని అన్నారు. భారతీయ సంస్కృతిలో "మాతృదేవో భవ, పితృదేవో భవ" తర్వాత "ఆచార్య దేవో భవ" అని గురువుకే అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలల్లోనే గడుపుతారని, వారిలో దాగి ఉన్న శాస్త్రవేత్తలను, క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపంలో ఎన్ని మార్పులు వచ్చినా, ఒక ఉపాధ్యాయుని స్థానాన్ని మరో ఉపాధ్యాయుడు మాత్రమే భర్తీ చేయగలరని చంద్రబాబు అన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకు పరిమితం కాకుండా, బయటి ప్రపంచం గురించి కూడా నేర్చుకోవాలని, ఈ విషయంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. గతంలో తాను సీఎంగా ఉన్నప్పుడు ఐటీ విప్లవానికి శ్రీకారం చుట్టానని, టెలికాం రంగంలో అప్పటి వాజ్‌పేయి సహకారంతో కీలక సంస్కరణలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. దాని ఫలితంగానే హైదరాబాద్ నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా మారిందని, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు సత్తా చాటుతున్నారని అన్నారు. అమెరికా, ఆసియా దేశాల అభివృద్ధికి జ్ఞానమే పునాది అని, రాబోయే 10-15 ఏళ్లలో భారత్ స్వరూపం పూర్తిగా మారిపోనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఒకప్పుడు సిద్ధాంతాలకు ప్రాధాన్యం ఉండగా, ఇప్పుడు పోటీతత్వం పెరిగి విలువలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇచ్ఛాపురాన్ని తీర్చిదిద్దుతామన్న

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రవేశ ద్వారంగా (గేట్‌వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్) పేరొందిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సమీపంలోని ములపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం వేగంగా సాగుతున్న నేపథ్యంలో, దానికి అనుబంధంగా ఇచ్ఛాపురం ప్రాంతంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పోర్టు ఆధారిత పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడం ద్వారా స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన వివరించారు. ఇప్పటికే ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి గుర్తుచేశారు. ప్రధానంగా రహదారుల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్ఓబీ) ఏర్పాటు, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ వంటి ప్రాజెక్టులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మూలపేట పోర్టు, అనుబంధ పరిశ్రమలు, ఆధునిక రవాణా సౌకర్యాలతో ఉత్తరాంధ్ర సరిహద్దు ప్రాంతాన్ని రాష్ట్రానికే తలమానికంగా, ఒక ముఖ్యమైన వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

### గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం

## బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం

ఢిల్లీ: ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన, తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన... మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్రనేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని... కానీ ప్రధాని మోదీ మాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని... స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

# ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ

త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సీఎం సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన అంశంపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. కేసుల సంఖ్యతో పాటు వాటి స్వభావం, కారణాలు, పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. కేసుల పరిష్కారం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు అందుతున్న పరిహారం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా బాధితులకు త్వరితగతిన అందించాలని సూచించారు.

ఎప్పటికప్పుడు జిల్లా, డివిజన్ స్థాయి సమావేశాలు

జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు ఇంకా 131 పెండింగ్‌లో ఉండటంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా ఈ సమావేశాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక వెలువడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రస్తుతం వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. గతంలో ఉన్నట్టుగా రెండు గ్లాసుల విధానం, దేవాలయాల్లోకి ప్రవేశం వంటి వివక్షలు ఇప్పుడు లేవని ..ఎస్సీ, ఎస్టీల్లో ఆర్థిక సాధికారత కల్పించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంచేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఇంక్లూజివ్ గ్రోత్ సాధించేలా కృషి చేయాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం వల్ల మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలోని విద్యాసంస్థల నుంచి కనీసం 5 నుంచి 10 శాతం మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటువంటి మంచి అంశంపైనా కొన్ని పార్టీలు వివాదం సృష్టిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుని ప్రగతి సాధించకూడదన్న ఉద్దేశంతోనే వారు ఈ అంశాన్ని వివాదం చేస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.

ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఉపాధి కార్యక్రమాలు

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని సంక్షేమ పథకాలలో లీకేజీలు లేకుండా చూస్తూ ఆయా నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా అభివృద్ధి చేసేలా అంతా సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పీ4, ఎంబీకే 10-20 వంటి కార్యక్రమాలను సమర్థంగా వినియోగించుకుంటే ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ వంటి వాణిజ్య పంటలు, అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే అవకాశాలను వినియోగించుకోవాలని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో అవకాశాలు లేక కాదు.. అవగాహన లేక మాత్రమే వెనుకబాటుతనం ఉంటోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, వాటిని ఆదాయ వనరులుగా మార్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హాస్టళ్లలో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయాలని... విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక వసతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ యువత నైపుణ్యంపై దృష్టి పెట్టి స్థానికంగా ఉద్యోగాలతోపాటు విదేశాల్లోనూ అవకాశాలు దక్కించుకునేలా ప్రయత్నిస్తామన్నారు. గత పాలనలో ఎస్సీఎస్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని కూటమి ప్రభుత్వం వచ్చాకే వాటిని పునరుద్ధరించామని వివరించారు.

ఫిర్యాదులపై తక్షణ స్పందన

ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లలో టీచర్లు నివాసం ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కొండ్రు మురళి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సీఎం తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ గ్రామాలు, రహదారులపై హరిజన వాడ అనే పేర్లను మార్చాలంటూ పూతలపట్టు శాసనసభ్యుడు మురళీమోహన్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై తక్షణమే చర్యలు చేపడతామని సీఎం స్పష్టం చేశారు. గిరిజనులు ట్రైకార్ రుణాలను పెంచాలని వచ్చిన అభ్యర్థనపైనా సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి మంత్రులు డీబీవీ స్వామి, వి.అనిత, జి. సంధ్యారాణి, ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్ సహా రాష్ట్ర వ్యాప్త ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల శాసనసభ్యులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

మొదటి పేజి తరువాయి



కొడంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మంత్రి దామోదర రాజనర్సింహ గారు, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు గారు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి ముఖ్యమంత్రి గారు పుష్పాంజలి ఘటించి ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "ఆర్థిక వెసులుబాటును బట్టి ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం. మిగతా శాఖలతో పోల్చితే విద్యా శాఖ ఆదర్శంగా నిలబడాలి. పిల్లల భవిష్యత్తుకు మార్గదర్శకులు మీరే. రెండేండ్లు సమయం ఇవ్వండి. రాష్ట్రంలోని ప్రతి ఉపాధ్యాయుడికి విజ్ఞప్తి చేస్తున్నా. రెండేండ్లలో సమస్యలన్నింటినీ సామరస్యంగా మీరు అడక్కుండానే పరిష్కరించే బాధ్యత నాది" అని స్పష్టం చేశారు. "తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక రోల్ మాడల్‌గా నిలబెడుదాం. అందుకు కథానాయకులు ఉపాధ్యాయులే. అందుకు ఉపాధ్యాయులంతా పునరంకితం కావాలి. ఇంట్లో సొంత పిల్లలను ఏ విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నారో మీ వద్ద చదువుకుంటున్న విద్యార్థుల విషయంలోనూ అంతే శ్రద్ధ పెట్టాలి. ఉపాధ్యాయులపై నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. ప్రభుత్వ సర్వీసులో మీరు 30 ఏళ్లకు పైగా సేవలందిస్తారు. రాజకీయ నాయకులం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మీముందుకొచ్చి పరీక్షలు రాయాల్సిందే. నేను చెప్పిన ప్రకారం చేయకుండా ఉంటే.. నిర్ణయం తీసుకోవలసింది మీరే. అందుకు మార్కులు వేయాల్సిందీ మీరే. మీ చేతిలోనే కలం ఉంది. మీ చేతిలోనే బలం ఉంది" అని ముఖ్యమంత్రి గారు వ్యాఖ్యానించారు. "ఉపాధ్యాయులే వీధుల్లోకి వస్తే ప్రభుత్వానికి, రాష్ట్రానికి శుభ సూచకం కాదు. మిగతా శాఖలు వేరు. పిల్లల భవిష్యత్తుకు నిర్దేశకులు మీరు. మీరే ధర్నాలు చేస్తానంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయి. ముఖ్యమంత్రిగా విజ్ఞప్తి చేస్తున్నా. రెండేళ్లు సమయం ఇవ్వండి. ఉపాధ్యాయులు, లెక్చరర్లకు అణాపైసా కష్టం రానివ్వను. పీఆర్సీ, ఇంక్రిమెంట్‌లతో పాటు మిగతా సమస్యలు వేటిలోనూ చిన్న కష్టం రానివ్వను. సలహాదారు కేశవరావు గారితో కూర్చొని మాట్లాడండి. నన్ను విశ్వసించి సహకరించండి" అని విజ్ఞప్తి చేశారు. "గత ప్రభుత్వంలో పదేండ్ల పాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారు. విధ్వంసం చేశారు. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించే శక్తి ఉపాధ్యాయులపైనే ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో 80 వేల అడ్మిషన్లు పెరిగాయంటే ఆ గొప్పతనం ఉపాధ్యాయులదే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు సంబంధించి ఎలాంటి వివాదం లేకుండా బదిలీల ప్రక్రియ పూర్తి చేశాం. జీవో 317 కింద తలెత్తిన సమస్యలను పరిష్కరించాం. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు కల్పించాం. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే కాదు ఉత్తమ విధానాలను అధ్యయనం చేయడానికి ఉపాధ్యాయులను విదేశాలకు పంపించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా కమిషన్ నియమించి ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురావడానికి ప్రయత్నం చేసింది. ఉపాధ్యాయుల ఆలోచనలను పరిగణలోకి తీసుకుని సాంకేతిక నైపుణ్యంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాం. ప్రభుత్వ విధానంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి. మనమంతా లక్షలాది విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉన్నాం. అందరం కలిసికట్టుగా పనిచేద్దాం. సహకరించండి. నిస్సందేహంగా ఈ ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరిస్తుంది" స్పష్టంగా చెప్పారు. "జాతీయ విద్యా విధానంతో విద్యా రంగంలో ఎన్నో మార్పులొస్తున్నాయి. మనం కూడా విధానాలు మార్చుకోవాలి. నిరుపేద పిల్లలు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆశిస్తున్నారు. కాలం తీరిపోయిన విద్యా విధానంతోనే వెళదామా. అప్ డేటెడ్ విద్యా విధానాన్ని అందిపుచ్చుకుందామా?. పాలిటెక్నిక్ కాలేజీలు టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఉంది. ప్రపంచంలోనే అత్యుత్తమ నాలెడ్జ్ సెంటర్లుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పాలిటెక్నిక్ విద్యను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తేస్తే, ప్రైవేటీకరణ చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం వల్ల ఈరోజు ఫలితాలను చూస్తున్నాం. పాలిటెక్నిక్‌లో రెండేళ్లు థియరీ, మూడో సంవత్సరం కార్పొరేట్ సంస్థల్లో ఇంటర్న్‌గా పనిచేసే విధానం తీసుకొస్తున్నాం. ఇంటర్న్‌గా ఉన్నప్పుడు కార్పొరేట్ కంపెనీలు రూ. 9 వేల వరకు స్టయిఫండ్ కూడా ఇస్తాయి. పాలిటెక్నిక్ ఇప్పటివరకు డిప్లమాలే జారీ చేస్తున్నాయి. విదేశాల్లో మాస్టర్స్ చదువుకోవడానికి వీలుగా డిగ్రీ పట్టాను అందించే విధంగా మార్పులు చేశాం. పాలిటెక్నిక్ పూర్తి చేస్తే ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో చేరడానికి అవకాశం కోల్పోతామన్న తప్పుడు ప్రచారంపై విద్యార్థులు మోసపోవద్దు. నిస్సందేహంగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో చేరడానికి వీలుంది. అందులో ఎలాంటి మార్పు ఉండదు. అలాగే లెక్చరర్లకు సర్వీసు నిబంధనల విషయంలోనూ ఎలాంటి ధోకా ఉండదు. సర్వీస్ రూల్స్ వేరు, విద్య విధానం వేరు. ఈ విషయంలో ఇంకా అనుమానాలు ఉంటే సలహాదారు కేశవరావు గారితో కూర్చొని మాట్లాడండి. ప్రభుత్వం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయి. జీతభత్యాలు, పీఆర్సీ, ఇంక్రిమెంట్లు నష్టం కలగకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిది" అని విస్పష్టం చేశారు. "మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానంలో స్కిల్స్ నేర్పించడానికి ప్రాధాన్యతనిస్తున్నాం. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం జోడించి ఏటీసీలు మార్చాం. కార్పొరేట్ కంపెనీల సమన్వయంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధానాలను ప్రారంభించాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్య (నాలెడ్జ్ అండ్ కమ్యునికేషన్) ను అందించి 12వ తరగతి తర్వాత నైపుణ్యంలో శిక్షణ ఇప్పించాలి. సాంకేతిక నైపుణ్యం ఉంటే ప్రపంచంలో రాణించగలరు. ఇంజనీరింగ్ పట్టా ఉన్న వారికన్నా నైపుణ్యం ఉన్నవారికి అవకాశాలు ఎక్కువగా లభిస్తున్నాయి" అని వివరించారు. "ప్రపంచ వ్యాప్తంగా ఫోకస్ మారింది. స్కిల్స్ ఉన్నవారికి జర్మనీ, జపాన్, సౌత్ కొరియా లాంటి దేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉంది. స్కిల్స్ తర్వాత ఇన్నొవేషన్ అండ్ ఎంప్లాయిమెంట్ వైపు దృష్టి సారించాలి. యూనికార్న్‌గా నిలబడాలి. ఏరోస్పేస్ రంగంలో స్టార్టప్ కంపెనీ స్కైరూట్ ఈనాడు ఎలాన్ మస్క్ కంపెనీతో పోటీ పడుతోంది. ఇన్నొవేషన్‌పై ఫోకస్ పెట్టాలి. ఇలాంటి వాటిల్లో ప్రభుత్వం అండగా ఉంటుంది. వాటన్నింటికీ వారధి, సారథులు ఉపాధ్యాయులే. రెండేళు ఫోకస్డ్‌గా పనిచేయండి. ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకోండి. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపిద్దాం" అని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. "పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు. విద్యా రంగంలో జాతీయ సగటులో 28 స్థానంలో ఉన్న తెలంగాణను 17వ స్థానానికి ఎదగడం ఉపాధ్యాయుల వల్లే సాధ్యమైంది. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 80 వేలకు పైగా విద్యార్థులు అధికంగా అడ్మిషన్లు తీసుకున్నారంటే ఆ విజయానికి టీచర్లే కారణం. 30-35 ఏళ్లు కష్టపడి ప్రజలకు సేవలు అందించి రిటైరైన తర్వాత బెనిఫిట్స్ ఇవ్వకపోగా పదవీ విరమణ వయస్సును 58 నుంచి 61 చేయడం వల్ల 2025 నుంచి రిటైర్మెంట్లు మొదలయ్యాయి. గత ప్రభుత్వం దాదాపు 8 వేల కోట్ల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా పెండింగ్‌లో పెడితే, ఎక్కడెక్కడ అవకాశం ఉందో అక్కడ నిధులను కూడదీసి వంద రోజుల్లో రూ. 6 వేల కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం చెల్లించాం" అని గుర్తుచేశారు.

### ముదురుతున్న యుద్ధ మేఘాలు: సౌదీ అరేబియాకు

## 5 బిలియన్ డాలర్ల ఆయుధాల విక్రయానికి అమెరికా గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ: ఇరాన్‌తో ఉద్రిక్తతలు, ప్రాంతీయ పోరాటాలు పరాకాష్టకు చేరిన తరుణంలో, గల్ఫ్ మిత్రదేశమైన సౌదీ అరేబియాకు 5 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక బాంబులు, గైడెన్స్ కిట్లు, రక్షణ పరికరాలను విక్రయించేందుకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలో ఇరాన్ దళాలు, యెమెన్‌లోని హూతీ రెబెల్స్ నుంచి నిరంతరం ఎదురవుతున్న క్షిపణి, డ్రోన్ దాడులను తిప్పికొట్టేలా సౌదీ అరేబియా వైమానిక రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. అమెరికా భద్రతా ప్రయోజనాలకు అనుగుణంగా, నాటోయేతర కీలక భాగస్వామియైన సౌదీ రక్షణను బలోపేతం చేయడంలో భాగంగానే ఈ ఒప్పందం కుదిరినట్లు యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. ఈ ప్రతిపాదిత ఆయుధాల విక్రయంపై అగ్రరాజ్యం ఇప్పటికే తన కాంగ్రెస్‌కు అధికారిక సమాచారం అందించింది. పశ్చిమాసియాలో దాడులు తీవ్రరూపం దాల్చుతున్న సమయంలో అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

## బ్యాంకుల్లో భారీగా నగదు.. ఆర్‌బీఐ కీలక నిర్ణయం

ఢిల్లీ: దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో మిగులు నగదు రికార్డు స్థాయికి చేరింది. దీంతో దీన్ని నియంత్రించేందుకు 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఆర్‌బీఐ) కీలక చర్యకు సిద్ధమైంది. సోమవారం రూ.ఏడు లక్షల కోట్లను 30 రోజుల పాటు బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి వెనక్కి తీసుకునేందుకు 'వేరియబుల్ రేట్ రివర్స్ రెపో' వేలం నిర్వహించనుంది. ఈ మేరకు ఆర్‌బీఐ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నిర్వహించిన లిక్విడిటీ ఆపరేషన్లతో పోలిస్తే ఇది ఎక్కువ కాలం ఉండే చర్య. గతంలో గరిష్ఠంగా 15 రోజుల వరకు మిగులు నగదును తీసుకునేలా వేలం నిర్వహించారు. ఇప్పుడు 30 రోజుల పాటు నిధులను ఆర్‌బీఐ వద్ద ఉంచే అవకాశం ఉంది. దీంతో స్వల్పకాలిక మనీ మార్కెట్‌పై కేంద్ర బ్యాంకుకు మరింత నియంత్రణ లభించనుంది. ప్రస్తుతం దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో దాదాపు రూ.10.5 లక్షల కోట్ల మిగులు నగదు ఉన్నట్లు అంచనా. విదేశాల్లో ఉన్న భారతీయులు బ్యాంకుల్లో భారీగా డాలర్ డిపాజిట్లు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఆ విదేశీ కరెన్సీని ఆర్‌బీఐ రూపాయల్లోకి మార్చడంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి పెద్ద మొత్తంలో నగదు వచ్చింది. విదేశాల్లో ఉన్న భారతీయుల నుంచి డాలర్ డిపాజిట్లను ఆకర్షించేందుకు ఆర్‌బీఐ తీసుకొచ్చిన పథకం భారీగా విజయవంతమైంది. ఆగస్టులో పథకం ముగిసే సమయానికి రికార్డు స్థాయిలో 127 బిలియన్ డాలర్లు సమీకరించారు. నిర్ణీత గడువు కంటే నెల ముందుగానే ఈ పథకాన్ని ముగించారు. బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలకు కల్పించిన ఇతర రుణ సదుపాయాలతో కలిపి ఆర్థిక వ్యవస్థలోకి దాదాపు 136.4 బిలియన్ డాలర్లు వచ్చాయి. భారీగా నగదు రావడం వల్ల బ్యాంకుల మధ్య రాత్రికి రాత్రి జరిగే రుణాల వడ్డీ రేట్లు కూడా తగ్గుతున్నాయి. ప్రస్తుతం వెయిటెడ్ యావరేజ్ కాల్ రేట్ ఆర్‌బీఐ పాలసీ రేటు కంటే దిగువకు చేరింది. మిగులు నగదును క్రమంగా వెనక్కి తీసుకుంటూ మార్కెట్లపై ప్రభావం పడకుండా చూడటం ఇప్పుడు ఆర్‌బీఐ ముందున్న ప్రధాన సవాలుగా మారింది.

### అది విద్యా వ్యవస్థా లేక కార్పొరేట్ దోపిడీ వ్యవస్థా?:

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోతపై రేవంత్‌ను నిలదీసిన కవిత

హైదరాబాద్: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా సాగుతున్న ఫీజుల దోపిడీపై కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల కట్టడికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ ఫీ రెగ్యులేటరీ కమిషన్‌ను తీసుకొస్తామని గతంలో ఇచ్చిన హామీ ఏమైందని, దానికి సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు రెండేళ్లుగా కేబినెట్ దాటి బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. స్వయంగా విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి... పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. ప్రభుత్వ భూముల్లో నడిచే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సైతం ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచినా సర్కార్ మౌనంగా ఉండటం కార్పొరేట్ విద్యా వ్యాపారులకు బాసటగా నిలవడమేనని కవిత ఆరోపించారు. 1994 నాటి జీవో ప్రకారం వార్షిక ఫీజుల పెంపు 5 శాతానికి మించకూడదన్న స్పష్టమైన నిబంధన ఉన్నా దానిని పక్కనబెట్టి, విద్యా వ్యవస్థను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. రాబోయే శాసనసభ సమావేశాల్లోనే తక్షణమే పాఠశాల ఫీజుల నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయుల కంటతడి ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి మంచిది కాదు

హైదరాబాద్: ఉపాధ్యాయుల కన్నీళ్లతో ఏ దేశం కానీ, రాష్ట్రం కానీ బాగుపడదని, ఈ పచ్చి నిజాన్ని కాంగ్రెస్ పాలకులు తక్షణమే గ్రహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అర్ధాకలితో అలమటిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపుతున్నానని అన్నారు. రాష్ట్రంలో పీఆర్సీ అమలు కాకపోయినా, డీఏలు ఇవ్వకపోయినా ఓర్పుతో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని కొనియాడారు. బడినే సర్వస్వంగా భావించి కొవ్వొత్తిలా కరిగిన రిటైర్డ్ టీచర్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక మలిసంధ్యలో ఆఫీసుల చుట్టూ కాళ్లకు చెప్పులరిగేలా తిరగడం అత్యంత విచారకరమన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల కనీస సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గురువులకు ఉచిత హామీల పాఠాలు చెప్పడం మానేసి, వారి సమస్యలను పరిష్కరించడం అనే ప్రాథమిక పాఠాన్ని నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. టీచర్స్ డే రోజైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వడమే ఆ ఉపాధ్యాయ లోకానికి ఇచ్చే నిజమైన గౌరవమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఉండవెల్లి మండలంలో ఎల్ నినో ప్రభావం.



అలంపూర్ (శివసూర్య ) అలంపూర్ తాలూకా పలు గ్రామాలలో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నట్లు మాజీ సర్పంచ్ శేషన్ గౌడ్ తన ఆవేదన వ్యక్తపరిచారు. ఉండవెల్లి మండలంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయంలో వర్షాలు లేక, కాలువలకు నీళ్లు రాక, బోర్లలో నీటిమట్టం పడిపోవడంతో వేసిన పంటలు కళ్ళ ముందే ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో మొక్కజొన్న, పత్తి,మిరప ఉల్లిగడ్డ,కందులు వంటి పంటలు నీటి ఎద్దడి కారణంగా ఎండుముఖం పట్టాయి. లక్షల రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టిన రైతులకు ఇప్పుడు చేతికి పంట వస్తుందో లేదో అనే భయం పట్టుకుంది.ఈ సందర్భంగా కంచుపాడు మాజీ సర్పంచ్ శేషన్ గౌడ్ మాట్లాడుతు,ఉండవెల్లి మండల రైతాంగం చాలా దయనీయ స్థితిలో ఉంది. ఎల్ నినో కారణంగా వర్షాలు లేవు. కాలువలకు అధికారులు నీళ్లు వదలడం లేదు. బోర్లు, బావుల్లో నీళ్లు అడుగంటాయి. రైతు వేసిన పంట ఎండిపోతుంటే చూసి ఉండవెల్లి మండల రైతులు తట్టుకోలేకపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, మండలంలో పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులను ఆదుకోవాలి. మాకు దగ్గరలో ఉన్న జూరాల ప్రాజెక్టు నిండుకుండలా ఉంది. రైతుల బాధను అర్థం చేసుకొని జిల్లా నాయకులు, తాలుకా నాయకులు చోరవ చూపి ఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి తెచ్చి పసులకు, పంటలకు నీరు అందే విధంగా కాలువలకు నీళ్లు విడుదల చేయాలని, దీనితో భూగర్భ జలాలు పెరిగి కాస్త కూసో ప్రకృతి విపత్తును తట్టుకునే విధంగా తప్పనిసరి జూరాల కాలువకు నీళ్లు వదిలి ఉండవల్లి మండలంలోని గ్రామాల చిరాయకట్టు వరకు వదలాలని రైతులందరి తరఫున డిమాండ్ చేస్తున్నాను. వర్షాలు లేక పంట నష్టపోయిన రైతులను, మరీ ముఖ్యంగా కౌవులు రైతులను గుర్తించి నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వెంటనే వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి, ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50వేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించాలని, పకృతి విపత్తు కింద నష్టపరిహారం అందజేసి రైతులకు భరోసా కల్పించాలని రైతు సంఘం నాయకులు శేషన్ గౌడ్ మాజీ సర్పంచ్ కోరారు.

# 6 గ్యారంటీలు ఎక్కడ.? హామీలు ఏమయ్యాయి.

1000 రోజుల కాంగ్రెస్ పాలనపై అయిజలో చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో భారీ నిరసన.




అయిజ (శివసూర్య ) అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల నిరసన లో బాగంగా ఐజ పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్



ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు -బి ఆర్ ఎస్ నాయకులు. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు. పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు.దగాకోర్ కాంగ్రెస్ పాలన మోసపూరిత 6 గ్యారంటీలు, 420 హామీలతో నిరుద్యోగ, విద్యార్థులను మోసం చేస్తున్నారని, రేవంత్ రెడ్డి కేసులు పెట్టీ నిరుద్యోగులను బెదిరిస్తున్నారని, హామీలను నెరవేర్చాలని అందుకోసం యువత , విద్యార్థుల పక్షాన పోరాడతామని తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యక , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా చదుకుదూరం చేస్తున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్స్ లేవు కానీ మంత్రులకు గాలిమోటర్లకు డబ్బులు వస్తాయి, మంత్రుల విలాసాలకు డబ్బులు వస్తాయి కానీ పీజు బలాలు చెల్లించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలు, విద్యార్థుల సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.. కేసీఆర్ గారి నాయకత్వం కోసం తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని, సీఎం గా కేసీఆర్ గారిని త్వరలో బారి స్థాయిలో గెలిపించుకుందామని తెలిపారు. బీఆర్ఎస్ వి జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ, విద్యార్థుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ మాస్టర్ మధు గారు మాట్లాడుతూ,ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట రాములు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దా దాపు 1000 రోజులు కావస్తున్నా ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజల హక్కుల కోసం హామీల అమలు కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది!ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# డా,, సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి రోజు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం





మెళియాపుట్టి, శివ సూర్య, సెప్టెంబర్ 05: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ను మెళియాపుట్టి మండల కేంద్రంలో గల నలంద పబ్లిక్ స్కూల్, రట్టిని ప్రభుత్వ పాఠశాలలో ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జోష్యుల జై సూర్య ప్రతాప్ మాస్టర్ కి శ్రీకాకుళం జిల్లా టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్యనిర్వాహణ కార్యదర్శి) అనపాన రాజశేఖర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ కింజరాపు గణేష్, మండల ఐటీడీపీ అధ్యక్షులు దుక్క శంకర్ రెడ్డి, రట్టిని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్,దుబ్బ భాస్కరరావు తదితర స్థానిక నాయకులు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది కలసి దుశ్శలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ కాకతీయ స్కూల్ లో గణంగా టీచర్స్ డే.




అయిజ (శివసూర్య ) గురువే దైవం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రా.రామచంద్రారెడ్డి. అయిజ మున్సిపల్ కేంద్రంలో న్యూ కాకతీయ స్కూల్, మరియు వి ఆర్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిచారు. కాకతీయ స్కూల్ లో ౕరస్పాండెట్ ముదిరాజ్ రవి ఏర్పాటు



చేసిన టీచర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై రామచంద్రా రెడ్డి మాట్లాడుతు, టీచర్స్ సమాజంలో చాలా కీలక పాత్ర, ప్రతి ఒక్కరూ చిన్న స్థాయి, నుంచి ఉన్నత స్థాయి వరకు యదుగలంటే విద్యార్థి దశ చాలా కీలకం , విద్యార్థిని విద్యార్థులందరికీ తెలియజేయడం ఏమనగా మీరు కష్టపడి మీ పేరెంట్స్ మిమ్మల్ని చదివిస్తున్నారు, వారు రోజు దినసరి కూలి చేస్తూ, కష్టపడి వ్యవసాయం చేస్తూ అదే విధంగా ఎంతో మంది గుమాస్తాలుగా మరియు చిన్న ఉద్యోగాలు చేస్తూ కష్టపడి మీ అందరినీ స్కూల్లో వంపిస్తున్నారు. అదే విధంగా ఇప్పుడున్న టీచర్స్ కూడా మీకు మంచి సదుపాయాలు కల్పిస్తున్నారు. గతంలో చాలా మంది విద్య చదువుకోవాలంటే 5 నుంచి 10 కిలోమీటర్లు దూరం నడిచి వెళ్లి మళ్లీ తిరిగి రావాల్సి వస్తుంది. అంటే అంత కష్టపడి చదువుకునే పరిస్థితి, చాలా మందికి చదువాలనే ఇంట్రెస్ట్ ఉంటే కూడా చదివించే పరిస్థితి లేదు. ఇప్పుడు ప్రభుత్వం కానీ, అదేవిధంగా ప్రైవేటు వాళ్లు చాలా బ్రహ్మాండమైనటువంటి సదుపాయాలు కల్పిస్తున్నారు. ముఖ్యంగా మీరు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని స్ఫూర్తిగా తీసుకునిముందుకు వెళ్ళాలి వారు ఏకంగా దేశానికి మొట్టమొదటి వ్యక్తి, అంటే మొట్టమొదటి.అంటే రాష్ట్రపతి , అంటే ఈ టీచర్స్ తలచు కుంటే ఉన్నత స్థాయి కి వెళ్ళడం కష్టము కాదు వారిని స్ఫూర్తి తీసుకుని మీరు కూడా భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలకి ఎదగాలని మీ యొక్క తల్లిదండ్రులకు, అదేవిధంగా గురువులకు, మీ గ్రామానికి, జిల్లాకు, అదేవిధంగా రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తెచ్చావాలని దీనితో విద్యతో పాటు యోగా, ధ్యానం, మీకు నచ్చినటువంటి ఏదైనా క్రీడా ఎంచుకొని రోజు గంట రెండు గంటలు తప్పనిసరిగా మీరు క్రీడలుకు కేటాయించాలని మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దానితో పాటు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి. ఈ యొక్క పిజ్జాలు, బర్గర్లు, పానీపూరీలు, జంక్ ఫుడ్ కాకుండా మంచి పౌష్టిక ఆహారం తీసుకుని, అదేవిధంగా దేశీయ వస్తువులు వాడాలని వారు పిలుపునిచ్చారు ఈకార్యక్రమం లో బీజేపీ జోగులాంబ జిల్లా ఉప అధ్యక్షులు సంగాల సంజీవ రెడ్డి,అయిజ మండల పట్టణ అధ్యక్షులు గోపాల కృష్ణ,తెలుగు నరసింహ, నాయకులు లక్ష్మణ్ గౌడ్,ప్రతిప్,రజక నర్సింహ స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాలుగొన్నారు.

# రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

ఎమ్మెల్యే ఎంజీఆర్

రైతుల భూమి హక్కులకు మరింత భరోసా కల్పించేలా రాజముద్రతో పాస్ పుస్తకాలు



మెళియాపుట్టి, శివ సూర్య సెప్టెంబర్ 05: పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో రైతులకు రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు పాల్గొన్నారు. అర్హులైన



రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు.భూమి హక్కులకు సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేసి, రైతులకు భూమిపై హక్కులకు మరింత భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.రైతుల సంక్షేమం, భూమి హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ప్రభుత్వ పథకాలు , సేవలు మరింత పారదర్శకంగా అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మండల ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027కు యువతకు ఆహ్వానం

దేశ భవిష్యత్ నిర్మాణంలో యువత ఆలోచనలు కీలకం: కిరణ్మయి దేవిరెడ్డి



గుంటూరు,శివసూర్య,సెప్టెంబర్ 05: భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువతలోని ప్రతిభ, ఆలోచనలు, సృజనాత్మకతను వెలికితీసేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ ద్వారా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027 నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ గుంటూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కిరణ్మయి దేవిరెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువతకు తమ వినూత్న ఆలోచనలు, విధానపరమైన సూచనలను జాతీయ స్థాయి నాయకత్వం ముందు ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సదరన్ గేట్‌వే: టెక్నాలజీ ౘ ఇన్నోవేషన్ రీజియన్ పరిధిలోకి వస్తుందని కిరణ్మయి దేవిరెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఫ్యూచర్ రెడీనెస్ ప్రధాన అంశంగా యువత తమ ఆలోచనలు, పరిష్కారాలను ప్రతిపాదించాల్సి ఉంటుందని తెలిపారు. కృత్రిమ మేధస్సు (ూ×), డిజిటల్ మౌలిక వసతులు, గ్రామీణాభివృద్ధి, స్థిరమైన పారిశ్రామిక అభివృద్ధి, తీర ప్రాంత పరిపాలన వంటి స్థానిక సమస్యలకు సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలను సూచించేందుకు యువతకు అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే ఈ పోటీలో ప్రధానంగా వికసిత్ భారత్ ఛాలెంజ్ ట్రాక్, కల్చరల్ ట్రాక్ -- జానపద గీతం/నృత్యం, వక్తృత్వం, చిత్రలేఖనం, కవిత్వం, డిజైన్ ఫర్ భారత్, హ్యాక్ ఫర్ సోషల్ కాజ్, యూత్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఛాలెంజ్, యూత్ పార్లమెంట్ వంటి ఆరు ప్రధాన విభాగాల్లో యువత తమ ప్రతిభను ప్రదర్శించవచ్చని ఆమె తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ముందుగా డిజిటల్ క్విజ్, వ్యాసరచన, జిల్లా స్థాయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్, తుదుపరి రాష్ట్ర స్థాయి, అనంతరం న్యూఢిల్లీలో జాతీయ స్థాయి గ్రాండ్ ఫినాలేనిర్వహించనున్నట్లు కిరణ్మయి దేవిరెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జాతీయ స్థాయిలో న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపికైన యువతకు డొమైన్ నిపుణులు, కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి తదితరులతో నేరుగా సంభాషించే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ పోటీలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, క్విజ్‌లు, వివిధ దశల దరఖాస్తులు మరియు సమర్పణలు మై భారత్ డిజిటల్ పోర్టల్ ద్వారా జరుగుతాయని కిరణ్మయి దేవిరెడ్డి తెలిపారు. భారతదేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకం. తమ ఆలోచనలు, సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశాభివృద్ధికి అనుసంధానం చేసుకునేందుకు ఈ పోటీలు ఒక గొప్ప వేదిక అని గుంటూరు జిల్లాలోని 15--29 సంవత్సరాల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొనాలి అని కిరణ్మయి దేవిరెడ్డి పిలుపునిచ్చారు.




# ఈ నెల 8 వ తేదీన ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా మహాసభలకు ఆహ్వానం

వివిధ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులకు మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కు ఆహ్వానించిన ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది



ఎమ్మిగనూరు,శివసూర్య, సెప్టెంబర్ 5: మ్మిగనూరు పట్టణం లో ఈనెల 8 వ తేదీన ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా మహాసభలు కు ముఖ్య అతిధి లుగా పాల్గొనాలి అని వివిధ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులకు మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులకు ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది కరపత్రల ఇచ్చి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా మహాసభలకు ముఖ్య



అతిధిలు గా పాల్గొని విద్యార్థుల కు సమాజం లో ఎలా ఉండాలి అలాగే చెడు వ్యసనాలు దూరంగా ఉండాలి అని అలాగే ఈ ప్రాంతం సమస్యలు పై మరియు నాయకత్వ లక్షణలు పై విద్యార్థులకు ఉపన్యాసం ఇవ్వాలి అని వారు అతిదిలను విజ్ఞప్తి చేశారు. అనంతరం జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఏపీజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షలు కెఎండి ఫరూక్ గారికి, ఏపీయూడబ్ల్యూజె తాలూకా అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు గారికి, ఏపీడబ్ల్యూజెఎఫ్ తాలూకా అధ్యక్షులు షబ్బీర్ గారికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీద్ గారికి ప్రత్యేకంగా కలిసి ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా మహాసభలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్ పి ఎస్ ఎఫ్ నాయకులు నరసింహ నాయుడు, విష్ణు, బాబా, అసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన వృక్షంలాంటి గురువుల సేవలు చిరస్మరణీయం

అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన నాయకులు విన్నకోట సురేష్

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తుకు బాటలు వేయాలి

బంగారు భారతావని నిర్మాణంలో భావితరాలను తీర్చిదిద్దే గురువులదే అత్యంత కీలక పాత్ర

విద్యార్థుల్లో నైతిక విలువలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బోధనా రంగానికి చెందిన ప్రముఖులకు హృదయపూర్వక శుభాకాంక్షలు



బాపట్ల,శివసూర్య,సెప్టెంబర్ 05: సమాజ నిర్మాణంలో, భావితరాల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన శనివారం ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ లోకానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ.. "విజ్ఞాన వృక్షంలాంటి గురువు గొప్పదనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. మనకు అక్షర జ్ఞానాన్ని అందించి, వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేసి, ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచే ఉపాధ్యాయులను మనం నిత్యం గౌరవించాలి" అని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని ప్రపంచ వేదికపై అత్యున్నత స్థాయికి చేర్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కేవలం పాఠ్యపుస్తక విద్యను అందించడమే కాకుండా, విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తూ దేశ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దే బృహత్తర గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అంకితభావంతో రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి అఖండ ఫౌండేషన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బోధనా రంగంలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఈ పండుగ స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# శ్రీనగర్‌లో ఘనంగా గురుపూజోత్సవం ఉపాధ్యాయులను సత్కరించిన సర్పంచ్ మల్లేశం

: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీనగర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్,అఖిల్ పాషా ను శ్రీనగర్ సర్పంచ్ మల్లేష్‌తో పాటు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో 6,7 వ తేదీల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన....

స్:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ౘ ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క సెప్టెంబర్ 6, 7 తేదీల్లో జగిత్యాల జిల్లా ధర్మపురిలో పర్యటించనున్నారు.సెప్టెంబర్ 6వ తేదీ ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్, బేగంపేట్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి, రాత్రి 7.30 గంటలకు ధర్మపురికి చేరుకుంటారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో సమావేశమై, రాత్రి ధర్మపురిలో బస చేయనున్నారు.సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం తెల్లవారుజామున 2.58 గంటలకు ధర్మపురిలోని శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి దేవస్థానాల ఆధ్వర్యంలో పునర్నిర్మించనున్న శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొంటారు.అనంతరం ఉదయం 5.00 గంటలకు ధర్మపురి నుంచి రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు బయలుదేరి, ఉదయం 8.30 గంటలకు ప్రజాభవన్, బేగంపేట్‌కు చేరుకుంటారు.ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు భద్రత, బందోబస్తు, రవాణా, వసతి తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.

# విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం ... ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ౕ:జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యాశాఖ, జగిత్యాల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవం శనివారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ

# మాష్టార్... మార్గనిర్దేశకుడు.






కాకినాడ,శివసూర్య,సెప్టెంబర్ 5: ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన సమావేశంలో "ఉపాధ్యాయుడు" ఎప్పటికీ విద్యార్థుల గొప్ప భవిష్యత్కు మార్గనిర్దేశకుడేనని డా.మేడపాటి ఇమ్మానియేలు తెలిపారు. సర్పవరంలోని జీ ఎస్ ఎ ఎమ్ ఎస్ క్యాంపస్ ప్రాంగణంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఉత్తమ



విద్యార్థులను సమాజానికి అందిస్తున్నది ఉపాధ్యాయులేనని, విధ్యార్థల బంగారు భవిష్యతకు బాటలు వేస్తూ దేశానికి పరోక్షమైన అభివృద్దిని అందిస్తూన్నారని సమావేశంలో పాల్గొన్న సెక్రటరీ సమూయేలు రాజు తెలిపారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు సమాజాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ... దేశ అవసరతలకు తగిన విజ్ఞానాన్ని విద్యార్థులు పొందేటట్టు వారికి గైడెన్స్ ఇవ్వటం చాలా అనగురమని డాక్టర్. సుభాష్ చంద్ర అన్నారు. ఉపాధ్యాయులు దేశానికి వన్నె తెచ్చే బ్యూటిషియన్స్ అని పొగిడారు. అందమైన దేశం... అందమైన ఆలోచనల తో నిర్మించుకోవచ్చని, అందుకే ఉరకలేసే విధ్యార్థుల వయస్సుకు ప్రణాళికలు, పరీక్షలతో ఉపాధ్యాయలు కళ్లెం వేయడం జరుగుతుందని చెప్పుతుండగా సభలోని విద్యార్దుల తల్లిదండ్రులు లేచి చప్పట్లతో హర్షధ్వనులు చేశారు. విద్దార్థులు విద్యను ప్రేమించాలని భవిష్యతకు కోసం శ్రమిస్తూ ధైర్యంతో సాహసోపేతంగా మెలగాలని, చదువు చెప్పుతున్న ఉపాధ్యాయుల్ని నిరుతరం గౌరవిస్తూ, వారి మన్ననల్ని పొందాలి అని శ్రీమతి బి. క్వీన్ హెప్సిబా అన్నారు. నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఉపాధ్యాయుడు (రాలు) కృషి చేయాలని అనాగరిక పద్దతుల్ని, మూఢనమ్మకాల్ని వ్యతిరేకిస్తూ భావి భారత నిర్మాణాన్ని చేపట్టాలని గ్రేస్ సుజాత, సురూపలు సందేశమిచ్చారు.

## వెంకటాపురంలో శ్రీ గుంటెప్ప స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు,శివసూర్య,సెప్టెంబర్ 5: ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో నిర్వహించిన శ్రీ గుంటెప్ప స్వామి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ గుంటెప్ప రంగస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర మహోత్సవానికి హాజరైన భక్తులు, ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ గుంటెప్ప స్వామి ఆశీస్సులతో ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు 8 మంది రిటైర్డ్ ఉపాధ్యాయులకు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు లుగా ఎంపికైన ముగ్గురు ఉపాధ్యాయు లకు సన్మానం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు



మెళియాపుట్టి, శివ సూర్య, సెప్టెంబర్ 05: భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు సౌజన్యం తో...మెళియాపుట్టి మండలంలోని శ్రీ లక్ష్మీ కళ్యాణ మండపంలో మండల విద్యాశాఖ అధికారులు సవర దేవేందర్ రావు, మల్లారెడ్డి పద్మనాభరావు, వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకుల సహకారంతో వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2025--26 విద్యా సంవత్సరంలో పదవీ విరమణ చేసిన మండలానికి చెందిన ఎనిమిది మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి,ఈ విద్యా సంవత్సరానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కె మిన్నారావు, సవర రామారావు, పి. అనురాధలను మండల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్, అలాగే మండల విద్యాశాఖ అధికారులకు అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.... ఉపాధ్యాయు లంటే తనకు ఎంతో గౌరవమని అన్నారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర గౌడ్, మండల అభివృద్ధి అధికారి నరసింహ ప్రసాద్ పండా, మండల ఇన్‌చార్జి తహసీల్దార్ రాము, ఏపీవో తెంబూరు రవి, జాడుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి కదంబాల పైడి రాజు, యువత అధ్యక్షులు బసవ పరమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ప్రజలకు అందుబాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




కర్నూలు,శివసూర్య,సెప్టెంబర్ 5: స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల్లో సిబ్బంది తప్పనిసరిగా నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మండల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులను ఆదేశించారు.. శనివారం స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల పనితీరుపై మండల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాన్ని తనిఖీ చేసిన సమయంలో సిబ్బంది హాజరు 62 శాతం మాత్రమే



నమోదవడం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పలుచోట్ల సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందించేందుకు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయాల్లో సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు.. ఎ=ాలు, విలేజ్ అసిస్టెంట్లు వంటి సిబ్బంది క్షేత్రస్థాయి విధుల్లో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే తమ హాజరును నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావడమే మండల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారుల ప్రధాన బాధ్యతని కలెక్టర్ పేర్కొన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల పనితీరు, సిబ్బంది హాజరులో నిర్లక్ష్యం కనిపిస్తే సంబంధిత మండల స్థాయి అధికారిపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.. మండల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులు రోజుకు కనీసం రెండు నుంచి మూడు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలను సందర్శిస్తూ, వారానికి కనీసం నాలుగు రోజుల పాటు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న సేవలు, పనితీరును పరిశీలించాలన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలలో వివిధ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించడం లేదని, రిజిస్టర్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అవసరమైన రిజిస్టర్లను తెరిచి, వాటికి సరైన లేబులింగ్, కాలమ్స్ ఏర్పాటు చేసి, నిర్దేశిత ఫార్మాట్‌లో క్రమబద్ధంగా నిర్వహించాలన్నారు. రిజిస్టర్ల నిర్వహణను వారం రోజుల్లో ప్రారంభించి సక్రమంగా అమలు చేయాలన్నారు. విధి నిర్వహణ సమయంలో ఐడీ కార్డులు తప్పనిసరిగా ధరించాలన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల పై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ లో వచ్చిన ఫలితాలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది ప్రవర్తనపై, హాజరుపై సానుకూల అభిప్రాయం లేదని ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంతో పోలిస్తే పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ మరింత తగ్గడం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. సిబ్బంది ప్రజలతో మర్యాదగా వ్యవహరించడం, సమయపాలన పాటించడం, విధులకు క్రమం తప్పకుండా హాజరు కావడం, ఎలాంటి అవినీతి ఆరోపణలకు తావులేకుండా పారదర్శకంగా సేవలు అందించి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాలన్నారు. ప్రతి సచివాలయంలో ప్రజల ఫీడ్‌బ్యాక్ కోసం ఏర్పాటు చేసిన ఴ= కోడ్‌ను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని కలెక్టర్ మండల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులను ఆదేశించారు.

**సమావేశంలో జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడు, అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మండల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.**

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి

గజ్జెహళ్లిలో ఆకర్షణీయంగా ఉట్టి కొట్టి కార్యక్రమం

ఆకర్షణీయంగా చిన్నారుల వేషధారణ



హొళగుంద శివసూర్య న్యూస్ :(సెప్టెంబర్ 5) స్థానిక హొళగుంద మండలం మరియు వివిధ గ్రామాల్లో, గజ్జెహళ్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం అభిషేకం అష్టోత్తరం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి భగవద్గీత పఠనం చేశారు. శనివారం





రాత్రి 12 గంటలకు ఆలయంలో శ్రీకృష్ణ భగవానుడు జన్మించిన శు భ సందర్భంగా శ్రీ బాల కృష్ణుని విగ్రహం, చిత్రపటాలకు మహా మంగళారతి చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామంలో వీధుల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారుల కోలాట నృత్యం, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.భజన మండలి హరిదాసుల భక్తి పాటలతో ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని బస్టాండ్ సర్కిల్ దగ్గర ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించి కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బియ్యపు గింజలపై గోవిందా గోపాల నామస్మరణ

సంతాన గోపాలస్వామి కల్యాణోత్సవంలో భక్తుల విశేష ఆధ్యాత్మిక కార్యక్రమం





గద్వాల, శివసూర్య సెప్టెంబర్ 5: జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె గ్రామంలో కొలువైన శ్రీ సంతాన గోపాలస్వామి వారి కల్యాణోత్సవాలను ప్రతి సంవత్సరం ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వేణు స్వామి తెలిపారు. కల్యాణోత్సవంలో భాగంగా కల్యాణం, రథోత్సవం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కల్యాణ అక్షితల కోసం 42 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పదివేల బియ్యపు గింజలపై "గోవిందా... గోపాల" నామస్మరణను రాయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు తల్లి శకుంతల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం రాత్రి 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు, అనంతరం ఆదివారం రథోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం భక్తులచే నామస్మరణతో సిద్ధం చేసిన ఈ అక్షితలను స్వామివారి కల్యాణోత్సవంలో వినియోగిస్తున్నట్లు శకుంతల లక్ష్మీనారాయణ తెలిపారు. బియ్యపు గింజలపై నామస్మరణ చేసిన అక్షితలను భాజా భజంత్రీలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామ ప్రజలు ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. భక్తుల గోవింద నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో, సకాలంలో పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని అర్చకులు ఆకాంక్షించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు, హరినాథ్ రెడ్డి దంపతులు, శేషయ్య, వెంకటేష్ స్వామి, గ్రామ సర్పంచ్ రంగస్వామి, మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, భజన భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గోవిందా... గోపాల...! శ్రీ సంతాన గోపాలస్వామి వారి అనుగ్రహం సర్వజనులపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.

## బహుళ దశమిలో రేపల్లి గోపాల స్వామికి పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు



గద్వాల,శివసూర్య సెప్టెంబర్ 5: జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె గ్రామంలో కొలువై ఉన్న సంతాన వేణుగోపాల స్వామి వారికి బహుళ దశమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేణు స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సత్యపాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డితో పాటు ఆలయ భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సంతాన వేణుగోపాలస్వామి కళ్యాణం తరించిన భక్తులు



గద్వాల, శివసూర్య, సెప్టెంబర్ 5: జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె గ్రామంలో కొలువైన శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి కళ్యాణోత్సవం గ్రామ ప్రజలు, భక్తుల కోలాహలం మధ్య వేదమంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు "గోవిందా... గోపాలా..." నామస్మరణతో బియ్యంపై రాసిన అక్షతలను ప్రత్యేకంగా సిద్ధం చేసి, భాజా భజంత్రీల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి కళ్యాణోత్సవంలో వినియోగించారు. ఈ సందర్భంగా జిల్లా దూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, సంతాన వేణుగోపాల స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణు స్వామి ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి తరఫున ఆలయ కమిటీ పెద్దలు కళ్యాణ వేదికపై ఆశీనులై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్న అద్దంకి చంద్రమోహన్



తుగ్గలి, సెప్టెంబర్ 05 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురుపూజోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లక్ష్మీతాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న జొన్నగిరి గ్రామానికి చెందిన అద్దంకి చంద్రమోహన్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రస్థాయిలో ఎంపికై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రాష్ట్ర రాజధాని అమరావతిలో ఉత్తమ అవార్డును (ప్రశంసా పత్రం, మెమెంటో, నగదు ప్రోత్సాహకం) అందుకున్నారు. ఇప్పటికే రెండుసార్లు జిల్లా స్వచ్ఛంద సేవా పురస్కారంతో పాటు ఒకసారి రాష్ట్ర స్వచ్ఛంద సేవ పురస్కారం అలాగే గత ఎడాది జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా కూడా అవార్డును అద్దంకి చంద్రమోహన్ అందుకోవడం విశేషం. రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకోవడం పట్ల మండలంలోని మండల విద్యాధికారులు ప్రవీణ, రామా వెంకటేశ్వర్లు అలాగే మండలంలోని పలువురు ఉపాధ్యాయులు ఆ పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఉత్తమ ఉపాధ్యాయుడు రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత అద్దంకి చంద్రమోహన్ సోదరుడు మండల పరిషత్ వైస్ ఎంపీపీ అద్దంకి ఎర్ర నాగప్ప వారి కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు బంధువులు స్నేహితులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించండి



తుగ్గలి, సెప్టెంబర్ 05 త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీస్ అధికారులకు సహకరించాలని జొన్నగిరి పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లికార్జున ప్రజలకు సూచించారు. ఇందులో భాగంగానే శనివారం మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ పోలీస్ సిబ్బందితో కలిసి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లకుండా ప్రతి ఒక్కరు మంచి మార్గంలో నడవాలని లేనియెడల అలాంటి వారిని ఎంత మాత్రం ఉపేక్షించబోమని వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేగాక యువత చెడు మార్గంలో నడవకుండా చెడు వ్యసనాల (మాదకద్రవ్యాల) బారిన పడకుండా ఎవరి పని వారు చేసుకుంటూ ముందుకు సాగాలని రాజకీయ విభేదాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు.

## వినాయక చవితి వేడుకలు పర్యావరణహితంగా నిర్వహించాలి...

- మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలి.. - 1--2 అడుగులకు పరిమితం చేయాలి..

- రోడ్లను తవ్వి మండపాలు ఏర్పాటు చేయొద్దు- ఇసుక బస్తాలతో మండపాలకు మద్దతు కల్పించాలి..- మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి



ఎమ్మిగనూరు, సెప్టెంబర్ :రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు,వినాయక ఉత్సవ కమిటీలు పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రభుత్వ ఆస్తులను కాపాడేలా వేడుకలను నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం కాలువలో నీటి కొరత తీవ్రంగా ఉందని,అందుబాటులో ఉన్న నీటిని కేవలం త్రాగునీటి అవసరాలకే వినియోగిస్తున్న నేపథ్యంలో నిమజ్జన కార్యక్రమాల విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు.పర్యావరణ పరిరక్షణతో పాటు త్రాగునీటి వనరులు కలుషితం కాకుండా ఉండేందుకు కేవలం మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని సూచించారు. నీటి కొరత దృష్ట్యా నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తకుండా విగ్రహాల పరిమాణాన్ని 1 నుంచి 2 అడుగులకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు.అలాగే వినాయక మండపాలు,పందిళ్లు ఏర్పాటు చేసే సమయంలో రోడ్లను తవ్వడం, ఇనుప రాడ్లు ఏర్పాటు చేసేందుకు గుంతలు చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని కమిషనర్ సూచించారు.మండపాల స్తంభాలకు మద్దతుగా రోడ్లను దెబ్బతీయకుండా ఇసుక బస్తాలను ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవాలని సూచించారు.త్రాగునీటి వనరులను,ప్రభుత్వ ఆస్తులను,ముఖ్యంగా రోడ్లను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు.పట్టణ ప్రజలు,యువజన సంఘాలు,ఉత్సవ కమిటీలు మున్సిపల్ అధికారులకు సహకరించి వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా,ప్రశాంతంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో బాపట్ల టౌన్ సీఐ ఆర్. రాంబాబు సంచలనం

లాన్ టెన్నిస్ సింగిల్స్ ట్రోఫీ కైవసం! మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో ఘనంగా ముగిసిన 1వ ఏపీ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్-2026. 20 మందికి పైగా ఉద్ధండులైన అధికారులను వెనక్కి నెట్టి విజేతగా నిలిచిన సీఐ రాంబాబు: అభినందించిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్. బాపట్లలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్న సీఐ రాంబాబును కొనియాడిన జిల్లా ఎస్పీ. విధి నిర్వహణతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతో అవసరమన్న జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

విధి నిర్వహణలో నిరంతరం ప్రజల రక్షణ కోసం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడడంలో దిట్టగా పేరుగాంచిన బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఆర్. రాంబాబు, తాజాగా క్రీడా రంగంలోనూ తన సత్తా చాటారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ చరిత్రలో మొట్టమొదటిసారిగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన '1వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్--2026' పోటీలలో ఆయన అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా హోరాహోరీగా సాగిన లాన్ టెన్నిస్ సింగిల్స్ విభాగంలో ఆయన విజేతగా నిలిచి ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ట్రోఫీని కైవసం చేసుకున్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంతో పాటు విట్-ఏపీ వర్సిటీ, నాగార్జున యూనివర్సిటీ వేదికలుగా ఈ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, వివిధ పోలీస్ రేంజ్‌లు, యూనిట్ల నుంచి సుమారు 1,900 మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనగా, కేవలం లాన్ టెన్నిస్ సింగిల్స్ విభాగంలోనే ఎస్ఐ, ఆర్ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ స్థాయిలకు చెందిన 20 మందికి పైగా ఉద్ధండులైన అధికారులు పోటీపడ్డారు. వారందరినీ వ్యూహాత్మకంగా ఎదుర్కొని బాపట్ల టౌన్ సీఐ ఆర్. రాంబాబు ఫైనల్‌లో అఖండ విజయం సాధించి ట్రోఫీని ముద్దాడారు. పోటీలలో అపూర్వ విజయం సాధించి బాపట్లకు తిరిగి విచ్చేసిన సీఐ ఆర్. రాంబాబు శుక్రవారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, సీఐ రాంబాబును సాదరంగా అభినందించి, ఆయన సాధించిన పతకం (మెడల్)తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో మొదటిసారిగా నిర్వహించిన ఈ క్రీడా పోటీలలో బాపట్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు లాన్ టెన్నిస్ సింగిల్స్ ట్రోఫీని గెలుచుకోవడం జిల్లా పోలీస్ శాఖ మొత్తానికి ఎంతో గర్వకారణమని కొనియాడారు. కేవలం స్థానిక స్థాయిలోనే కాకుండా రాబోయే రోజులలో

# నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ!

రైతులకు స్వయంగా అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో కూడిన పాస్ పుస్తకాలను అందజేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.

బాపట్ల మండలం గోపాపురం గ్రామంలో భూ రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో, రైతుల జీవితాల్లో నూతన వెలుగులు నింపుతూ అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, రైతులందరికీ స్వయంగా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు.గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు తమ కొత్త పాస్ పుస్తకాలను అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో భూముల రికార్డుల విషయంలో ఎదుర్కొన్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమం ద్వారా రైతుల భూములకు పూర్తి స్థాయి రక్షణ కలుగుతోందని స్పష్టం చేశారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లు, అధికారిక రాజముద్రతో ముద్రించబడిన ఈ నూతన పట్టాదారు పాస్ పుస్తకాల వల్ల భూములపై రైతులకు పూర్తి హక్కులు భద్రపడతాయని, భవిష్యత్తులో ఎలాంటి మోసాలకు, సరిహద్దు వివాదాలకు తావు ఉండదని ఆయన భరోసా ఇచ్చారు.అధికారిక రికార్డులు పారదర్శకంగా మారడంతో రైతులు బ్యాంకుల ద్వారా రుణాలు పొందడానికి, ఇతర వ్యవసాయ అవసరాలకు ఈ పాస్ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిజిటల్ రికార్డులతో కూడిన పాస్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకున్న రెవెన్యూ అధికారులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో గోపాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా చుండూరు మండలంలో "మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం శనివారం అత్యంత విజయవంతంగా నిర్వ హించారు. వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, చుండూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ప్రజల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించారు. చుండూరు మండలానికి చెందిన వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత మరియు గ్రామ సమస్యలను ఎమ్మెల్యేకు వివరిస్తూ వినతిపత్రాలు అందజేశారు. వచ్చిన ప్రతీ ఒక్కరితోనూ ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులలో ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, తాగునీరు, రహదారులు, విద్యుత్ సరఫరా, సంక్షేమ పథకాలు, వైద్యం వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఈ వినతులపై అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్యను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారులకు ఎక్కడా జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో, సకాలంలో సేవలు అందించేందుకు "మీకోసం కార్యక్రమం అత్యంత సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చుండూరు మండలానికి చెందిన కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, వివిధ శాఖల జిల్లా/స్థానిక అధికారులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, బాధితులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ శంకుస్థాపన

వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించిన చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

చల్లారెడ్డిపాలెం పంచాయతీ బైపాస్ రోడ్డు, విద్య కాలేజ్ పక్కన నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ శంకుస్థాపన మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల సుస్వరాల మధ్య శాస్త్రోక్తంగా భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలను కనులపండువగా పూర్తి చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. భక్తి పారవశ్యంతో ఆలయ నిర్మాణానికి సంబంధించిన తొలి శంకువును ఆయన స్వయంగా ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ధార్మిక సభలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ.. సమాజంలో నైతిక విలువలు, ఆధ్యాత్మికతను పెంపొందించడంలో దేవాలయాల నిర్మాణం ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆంజనేయ స్వామి భక్తులందరి సహకారం, సమష్టి కృషితో ఈ నూతన ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. సంకట మోచనుడైన ఆంజనేయ స్వామి ఆశీస్సులు చీరాల నియోజకవర్గ ప్రజలందరిపై ఎప్పుడూ ఉండాలని, ప్రాంతం సుభిక్షంగా వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ శంకుస్థాపన మహోత్సవంలో చల్లారెడ్డిపాలెం గ్రామ ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చిన పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు మహా అన్నదానాన్ని ఘనంగా పంపిణీ చేశారు. ఉత్సవ వాతావరణంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది.

# విలువలతో కూడిన సమాజం నెలకొల్పడమే ధ్యేయం కావాలి

జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ

విలువలతో కూడిన సమాజం నెలకొల్పడమే ధ్యేయం కావాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ దినోత్సవం - 2026 కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలు అందించాలన్నారు. ఇది సమాజానికి గొప్ప పెట్టుబడి కాగలదని పేర్కొన్నారు. విలువలు అనే పునాదిపై సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఇది ఉపాధ్యాయుల చేతిలో ఉందని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, మంచి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. పిల్లలు ఎక్కువ సమయం పాఠశాలలో ఉంటారని, వారిని చక్కగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమన్నారు. మంచి నాయకత్వ లక్షణాలు అందించాలన్నారు. విద్యార్థులు అనుకున్నది సాధించే వరకు కృషి చేసే విధంగా ప్రేరణ కల్పించాలన్నారు. ఒత్తిడిని తట్టుకునే శక్తి కలిగి ఉండే విధంగా విద్యార్థిని తయారు చేయాలని సూచించారు. ఓటమిని తట్టుకుని నిలబడే శక్తిని కల్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఆశయాలకు దగ్గర చేయగలగాలన్నారు. మహాత్మా గాంధీ యావత్తు దేశాన్ని మమేకం చేశారన్నారు. భావితరాలకు ఏం కావాలో ఆలోచించండి .. అందుకు అవసరమైన మెట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప ఆచార్యుడిగా, గొప్ప ఫిలాసఫర్ గా నిలిచారని, అందుకు రాధాకృష్ణన్ అనుసరించిన విలువలు, ఆచరణ మాత్రమేనని అన్నారు. విద్యార్థులు సాధించిన దానిని తానే సాధించినట్లు గురువు భావిస్తే గొప్ప విషయాలకు శ్రీకారం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులుగా ఎంతో మందికి బోధన చేశారు... ఎంతో మందికి మార్గదర్శకత్వం చేశారని చెప్ప గలిగితే ... దానికి సరితూగేది ఏదీ లేదన్నారు. ప్రతి అడుగులో గురువు చూపే దారి గొప్పదన్నారు. విద్యార్థులు ఏమి సాధించాలి అని మార్గదర్శకత్వం వహించేది గురువేనన్నారు. గురువు స్థానంలో ఉన్న మీపై ఎక్కువ బాధ్యత ఉందన్నారు. శ్రద్ధతో ఇష్టంతో విద్యా బోధన చేయడంతో పదవ తరగతి మంచి ఫలితాలు వచ్చాయన్నారు. జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులు, కష్టపడి పనిచేసే వారు ఉన్నారని కితాబు ఇచ్చారు. అయితే మార్కులు వరకే పరిమితం కాకూడదన్నారు. ప్రస్తుతం సాంకేతిక విప్లవంతో సమాచారం అందుబాటులో ఉందని, కానీ విద్యార్థులకు విశ్లేషణ చేసే శక్తి అవసరం అన్నారు. విశ్లేషణ శక్తి కల్పించాలని సూచించారు. విద్యార్థులను గమనించాలని, వారికి అవసరమగు నైపుణ్యం అందించాలని, జీవితంలో చక్కగా స్థిర పడటమే కాకుండా సమాజానికి విలువైన సంపదగా తయారు చేయాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ భీమనేని వందనా దేవి మాట్లాడుతూ సమాజానికి అత్యుత్తమ అత్యున్నత, పౌరులను అందించాలన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప ఉపాధ్యాయుడుగా పేరెన్నిక గన్నారన్నారు. గురువు లేనిదే రాణింపు లేదన్నారు. ఏ రంగంలో ఉన్న వ్యక్తినైనా ఉపాధ్యాయుడే తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న పవిత్రమైన వృత్తిలో ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి గొప్పదని చెప్పారు. వివిధ విద్యా సంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ ఎపిసి పద్మావతి, ఉప విద్యా శాఖ అధికారులు ఏసు రత్నం, శాంత కుమారి., మండల విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన వృక్షంలాంటి గురువుల సేవలు చిరస్మరణీయం

అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన నాయకులు విన్నకోట సురేష్

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తుకు బాటలు వేయాలి

బంగారు భారతావని నిర్మాణంలో భావితరాలను తీర్చిదిద్దే గురువులదే అత్యంత కీలక పాత్ర

విద్యార్థుల్లో నైతిక విలువలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బోధనా రంగానికి చెందిన ప్రముఖులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

సమాజ నిర్మాణంలో, భావితరాల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన శనివారం ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ లోకానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ.. "విజ్ఞాన వృక్షంలాంటి గురువు గొప్పదనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. మనకు అక్షర జ్ఞానాన్ని అందించి, వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేసి, ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచే ఉపాధ్యాయులను మనం నిత్యం గౌరవించాలి" అని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని ప్రపంచ వేదికపై అత్యున్నత స్థాయికి చేర్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కేవలం పాఠ్యపుస్తక విద్యను అందించడమే కాకుండా, విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తూ దేశ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దే బృహత్తర గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అంకితభావంతో రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి అఖండ ఫౌండేషన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బోధనా రంగంలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఈ పండుగ స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఉత్తమ సమాజ స్థాపనకు గురువులదే అగ్రస్థానం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రశంస

భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి, ప్రఖ్యాత తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలోని సాయి గార్డెన్స్ కన్వెన్షన్ హాల్‌లో గురు పూజోత్సవం (ఉపాధ్యాయ దినోత్సవం) వేడుకలో ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య పాల్గొని విద్యారంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ... ఉపాధ్యాయుడిగా తన జీవితాన్ని ప్రారంభించి, దేశ అత్యున్నత పదవి

# కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎటూరు నాగారంలో జరిగిన ర్యాలీని చూసి మతితప్పి మాట్లాడుతున్నారు

కాకులమర్రి లక్ష్మణ్ బాబును విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు ఖబర్దార్ మాటలు జాగ్రత్త



ములుగు:- ప్రతినిధి రిపోర్టర్ఏటూరు నాగారం వాట్సాప్ గ్రూపులలో పేరు లేని ఫోటోలు నాయకుల్లారా మీకు దమ్ము ధైర్యం ఉంటే మా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర ఆర్డిఓ కార్యాలన్నీ తీసుకువచ్చాడు మీకు మంత్రి సీతక్కకు చేతనైతే ముందు ఆర్డిఓ ఆఫీసును అందులో అధికారులను స్టాఫ్ ను. కేటాయించే దమ్ము మీకుందా అని సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరపున సూటిగా ప్రశ్నిస్తున్నాం?ఏటూరు నాగారం బస్ డిపో మూడు సంవత్సరాల కాలం నుండి నాలుగు ఇసుక ట్రిప్పులు పోసి మూడు సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తున్నారు తప్ప బస్టాండ్ నిర్మాణాన్ని ఎక్కడ చేపట్టారుమా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మా దళితుల ఆత్మబంధువు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అప్పటి ప్రభుత్వం గోదావరి కరకట్టకు 130 కోట్ల రూపాయలను శాంక్షన్ చేసిన విషయం మీరు మర్చిపోయారా ఎందుకు ఇప్పుడు ఎస్టిమేషన్లు మార్చి మార్చి చేస్తున్నారు తప్ప కరకట్ట నిర్మాణం ఇప్పటివరకు మీ సీతక్క మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చేపట్టలేదని

### ఈ సందర్భంగా మేము సూటిగా ప్రశ్నిస్తున్నాం??

మీ కాంగ్రెస్ నాయకులు ఒకటే పట్టుకుని వేలాడుతున్నారు దళితులకు ముఖ్యమంత్రి దళితులకు మూడే ఎకరాలు అని ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నారు కానీ మా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల ఆత్మగౌరవం కోసం తలెత్తుకుని సగౌరవంగా నిలబడి బతకాలని ఉద్దేశంతోటి దళిత బంధు పథకాన్ని పెట్టి ఎంతోమంది దళితులకు సహాయం చేసిన సంగతి మీరు మర్చిపోతున్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళిత బంధు పథకాన్ని ఎందుకు ఇవ్వలేదని సందర్భంగా మేము ప్రశ్నిస్తున్నాం మీకు చేతనైతే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన దళిత బంధు లబ్ధిదారులకు చెక్కులు కూడా బ్యాంకులలో వేస్తే వాటిని రద్దుచేసి మర్చిపోయారా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీ సీతక్క కు. పార్టీలకు అతీతంగా దళిత బంధు పథకాన్ని ఇచ్చింది నిజం కాదా మీరు మర్చిపోయారా గుర్తు తెచ్చుకోండి కాంగ్రెస్ నాయకుల్లారా ఇప్పటికైనా కళ్ళు తెరిచి దళిత బంధు పథకాన్ని అమలు చేయాలనిఈ సందర్భంగా మేము డిమాండ్ చేస్తున్నాం లేకుంటే రేపు రాబోయే ఎన్నికల్లో మీరు దళిత ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం. నిన్న మా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మా దళిత ఆత్మ గౌరవ ప్రతీక అయిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు అనేక విషయాలని ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలను వివరించడంతో ఎక్కడ మా అస్తిత్వం కోల్పోతామని మతితప్పి మాట్లాడుతున్నారు తప్ప నిజానికి ఎటురునాగారానికి మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని దళితుల పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాం?బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మా కాకుల మర్రి లక్ష్మణ్ బాబు సారవతో అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుద్వారా ఏటూరు నాగారంలో అనేక సీసీ రోడ్లను తెచ్చిన చరిత్ర ఉన్నది అది మీ సీతక్క కూడా తెలుసనే సంగతి మర్చిపోకండి ఎన్నికల సందర్భంగా మీ మంత్రి సీతక్క అనేక అబద్ధపు హామీలను ఇచ్చింది గిరిజన గిరిజనే తరులకు పోడు భూమి ఇస్తానని చెప్పిన మాట ఏమైంది. ముందు దానికి సమాధానం చెప్పండి ఐలాపూర్ లో గిరిజన దళిత కుటుంబాలు ఉన్న గ్రామానికి రోడ్డు సౌకర్యం కనీసం లేదు ఎందుకు రోడ్డు వేయించలేదు ఇప్పటివరకు దేవదూల నీటిని అన్ని మండలాలకు అందిస్తానంది ఎందుకు అందించలేదు దీనికి సమాధానం చెప్పండి. మా కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం ఎందుకంటే కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ని మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొర గడి బద్దలు కొడతాం అని ప్రచారం చేయడం మీ మూర్ఖత్వానికి నిదర్శనం..మాలాంటి వాళ్ళకు రోజూ వందలాది మందికి పార్టీలకు అతీతంగా సహాయం చేస్తున్నారుఈ విషయంలో మాకు అయన ఇళ్లు ఒక జనతా గ్యారేజి లాంటిదే అని మనవి చేస్తున్నాము కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్ని వర్గాల ప్రజలతో మమేకమై తన ఇంటిలో తన టేబుల్ మీదనే అనేక సందర్భాల్లో దళితులు కూర్చుని భోజనాలు చేసిన సంగతి మీరు మర్చిపోతున్నారా కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా దళితుల ఆత్మ బాంధవుడు లక్ష్మణ్ బాబు మరొక్కసారి కాకులమర్రి లక్ష్మణ్ బాబు గురించి మాట్లాడితే నాలుక తెగ కోస్తాం జాగ్రత్త కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఖబర్దార్.

వాట్సాప్ లలో పేరు ఫోటోలు పెట్టుకునే ధైర్యం కూడా లేని వాళ్ళు కూడా కాకులమర్రి లక్ష్మణ్ బాబు ని విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మేయడమైన సంగతి మీరు గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.ఇక గత బిఆర్ఎస్ పార్టీ విషయానికొస్తే కేసీఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువస్తే మీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటన్నిటిని తీసివేసింది తులం బంగారం ఏమైంది మహిళలకు 2500 ఏమైంది ఆడపిల్లలకు స్కూటీలు ఏమైనాయి 500 గ్యాస్ ఎత్తేశారు 4000 పింఛన్ ఏమైంది వికలాంగులకు 6000 పింఛను ఏమయింది నిరుద్యోగ భృతి ఏమయింది రైతులకు 500 బోనస్ రైతు బంధు ఎత్తేశారు ఇట్ల చెప్పుకుంట పోతే మీరు ఇచ్చిన 420 హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదనేది మీ కాంగ్రెస్ పార్టీ మనస్సాక్షి కూడా తెలుసు అనేది ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం మరొక్కసారి ఇలాంటి చౌకబారలు విమర్శలు మానుకోవాలని ఈ సందర్భంగా దళిత నాయకులు దేపాక శ్రీరామ్ వావిలాల ముత్తయ్య వావిలాల రామ్ నర్సయ్య వావిలాల మోహన్ రావు హెచ్చరిస్తున్నాం..

## దివ్యాంగ మహిళపై లైంగిక దాడి యత్నం..

# తరిమి కొట్టిన వీధి కుక్కలు!



చెన్నై: తమిళనాడులోని కోయంబత్తూర్‌లో దిగ్భ్రాంతికర సంఘటన చోటు చేసుకుంది. మానసిక వికలాంగురాలైన మహిళను లైంగిక దాడి నుంచి వీధి కుక్కలు కాపాడిన వైనం నెట్టింట వైరల్‌గా మారింది. తమిళనాడులోని కోయంబత్తూరులో గురువారం తెల్లవారు జామున ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. నివేదికల ప్రకారం, రోడ్డు పక్కన నిద్రిస్తున్న మానసిక దివ్యాంగురాలైన మహిళపై ఓ యువకుడు లైంగిక దాడికి యత్నించాడు. తుడియలూర్ ప్రాంతంలోని జాతీయ రహదారిపై ఉన్న రైల్వే వంతెన కింద ఈ ఘటన జరిగింది. నిందితుడు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తూ, రోడ్డు పక్కన పడి ఉన్న ఆ మహిళను గమనించాడు. చుట్టుపక్కల ఎవరూ లేరని నిర్ధారించు కున్నాక, అతను ఆమెపై దాడికి యత్నించాడు. మానసిక వైకల్యంతో వీధుల్లో నివసించే ఆ మహిళ భయపడి, సహాయం కోసం కేకలు వేసింది. అయితే ఎవరూ రాలేదు. నిందితుడు ఆమెపై దాడిచేస్తున్నపుడు ఆమె ప్రతిఘటించడానికి ప్రయత్నించింది. కానీ చుట్టుపక్కల ఎవరూ లేరనేధైర్యంతో అతను తన పట్టువీడలేదు. అయితే, రోడ్డుపై ఉన్న రెండు వీధి కుక్కలు ఈ విషయాన్ని గమనించి గట్టిగా అరవడం ప్రారంభిచాయి. మొరుగుతూనే అతని పైకి లంఘించాయి. అయినా ఆమెను వదలకపోవడంతో, కుక్కలు అతనిపై ఎటాక్ చేసి మరీ అక్కడి నుంచి తరిమికొట్టాయి. ఈ దాడికి సంబంధించిన జజుఎ దృశ్యాలు బయటకు రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత, లైంగిక దాడికి ప్రయత్నించిన ఆరోపణపై పోలీసులు భూపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఘటన జరిగిన సమయంలో అతను మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు తెలిపారు. మరోవైపు నిస్సహాయురాలైన మహిళను కాపాడిన ఈ వీడియో చూసిన నెటిజన్లు వీధికుక్కల విశ్వాసాన్ని కొనియాడు తున్నారు.

## టీఎంసీ కార్యాలయంపై దుండగుల దాడి: అభిషేక్ బెనర్జీ



కోల్‌కతా: బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని కామాక్ స్ట్రీట్‌లో ఉన్న టీఎంసీ కార్యాలయంపై దుండగులు దాడి చేశారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. ఈ ఘటన వెనుక బీజేపీ హస్తముందన్నారు. 'విధ్వంసం, హింస, అరాచకం.. బీజేపీ కార్యకర్తలకు చట్టం, న్యాయవ్యవస్థ అంటే లెక్కలేనట్లుగా కనిపిస్తోంది' అని అభిషేక్ వ్యాఖ్యానించారు. నెల రోజుల వ్యవధిలోనే బీజేపీ గూండాలు కోల్‌కతాలోని అమ్తాలా, కామాక్ స్ట్రీట్ పార్టీ కార్యాలయాలను నాశనం చేశారన్నారు. కోల్‌కతా పోలీసులు తమ ఫోన్‌కాల్స్‌కు, ఈమెయిల్స్‌కు దాడి జరిగిన రెండు గంటల వరకు స్పందించలేదని అభిషేక్ ఆరోపించారు. గురువారం వేకువజామున 4.30 గంటల వేళ దుండగులు మాస్కులు, హెల్మెట్లు ధరించి కార్యాలయంలోకి జొరబడ్డారని, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి, లోపలున్న ఫర్నిచర్, కంప్యూటర్లను ధ్వంసం చేశారన్నారు. సిబ్బంది వద్ద సెల్‌ఫోన్లు, లోపలున్న టీవీలను ఎత్తుకుపోయారని చెప్పారు. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలను ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అభిషేక్ ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య కొట్టిపారేశారు. తాము ప్రతీకార రాజకీయాలకు పాల్పడబోమని, పార్టీ కార్యాలయాలపై దాడులకు మద్దతివ్వబోమని స్పష్టం చేశారు. ఈ విధ్వంసంతో బీజేపీ కార్యకర్తలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు. కాగా, టీఎంసీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు వీరు టీఎంసీలోనే ఉన్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు.

### బీజేపీ నేతల ఇళ్ల వద్ద ధర్నాలు చేస్తాం: మమతా బెనర్జీ

కామాక్ స్ట్రీట్ టీఎంపీ కార్యాలయంపై దాడిని మాజీ సీఎం మమతా బెనర్జీ ఖండించారు. టీఎంసీ నేతలు, కార్యాలయాలపై ఇదే విధంగా దాడులు కొనసాగిన పక్షంలో తాము ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఢిల్లీలోని బీజేపీ నేతల నివాసాల ఎదుట ధర్నాకు దిగుతామని ఆమె హెచ్చరించారు. కామాక్ స్ట్రీట్ కార్యాలయంలోని పరికరాలు, పత్రాలను బీజేపీ మనుషులు ఎత్తుకుపోయారన్నారు. ఇదంతా కోల్‌కతా పోలీసులకు తెలిసే జరిగిందన్నారు. బీజేపీ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగుజారుతున్నాయనేందుకు ఈ ఘటనే ఓ ఉదాహరణ అని చెప్పారు. బెంగాల్‌లో బీజేపీ అరాచకత్వానికి తెరతీసిందని మమత విమర్శించారు.

## 'ఒక్కొక్కటిగా బయటపడుతున్న లోకేష్ బండారం'



తాడేపల్లి: కూటమి ప్రభుత్వ హయాంలో చేపట్టింది మెగా డీఎస్సీ కాదని, యువగళం డీఎస్సీ అంటూ మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేసిన పాపాలను ఎల్లకాలం దాచిపెట్టలేరని, రోజుకో నిజం బయటపడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో వెలుగులోకి వస్తున్న డీఎస్సీ అక్రమాలపై శుక్రవారం తాడేపల్లి వైఎస్సార్‌సీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న తమ అనుచరులకు, కార్యకర్తలకే స్పోర్ట్స్ కోటా పేరిట అక్రమంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు కట్టబెట్టారు. కనీసం టెట్ అర్హత సాధించని వారికి, తక్కువ మార్కులు వచ్చిన వారికి కూడా ఉద్యోగాలు ఎలా కట్టబెట్టారో మంత్రి లోకేష్ సమాధానం చెప్పాలి. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నిబంధనను కఠినంగా వర్తింపజేస్తూ, తమ యువగళం టీచర్లకు మాత్రం ఎలాంటి అర్హతలూ లేకపోయినా మినహాయింపు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో ప్రారంభమైన ఈ అక్రమాల డొంక ఇప్పుడు రాష్ట్రంలోని మిగతా జిల్లాలకూ విస్తరిస్తోంది. కౌతాళం మండలంలోనే ఏకంగా 24 మంది, ఒకే చోట ఐదుగురు స్పోర్ట్స్ కోటా టీచర్లు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో ఆదరణ లేని జూడో ఆట పేరుతో నకిలీ సర్టిఫికేట్లు సృష్టించి దాదాపు 30 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. అలాగే చిత్తూరు జిల్లాలో కేవలం 79 మార్కులు వచ్చిన వారికి, తూర్పు గోదావరి జిల్లాలో అసలు అర్హతే లేని వారికి నియామకాలు చేపట్టారు. ఇటువంటి ఉపాధ్యాయులు రేపటి తరం పిల్లలకు ఏం పాఠాలు చెబుతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) పూర్తిగా అవినీతి అడ్డాగా మారింది. క్రీడా సర్టిఫికేట్లను కనీసం వెరిఫికేషన్ చేయకుండా నియామకాలు ఎలా పూర్తి చేస్తారని పేర్ని నాని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేష్‌లకు ధైర్యముంటే స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన టీచర్ల జాబితాను, వారి సర్టిఫికేట్లను వెంటనే బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మెగా డీఎస్సీలో జరిగిన ఈ భారీ కుంభకోణంపై ప్రభుత్వం తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని, ఈ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రభుత్వం మరో డీఎస్సీ అంటూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొండా సురేఖ బర్తరఫ్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ: కొండా సురేఖ బర్తరఫ్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కొండా సురేఖ తన కూతురు కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలను వెంటనే ఖండించి ఉండాల్సింది. అలా ఖండించకపోవడం వల్లే ఈ అంశాన్ని ఏఐసీసీ చాలా సీరియస్‌గా తీసుకుంది. కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని తాము బలంగా కోరుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం గానీ, పరిస్థితి గానీ లేదని మహేష్ గౌడ్ తేల్చిచెప్పారు.

# గాల్లోనే ఆహుతి చేస్తుంది

**శత్రువుల డ్రోన్లను గాల్లోనే గుర్తించి వేటాడే డ్రోన్**

**'ఆహుతి మార్క్--2'డ్రోన్‌ను ఆవిష్కరించిన హైదరాబాద్ స్టార్టప్**

**దక్షిణ ఆసియాలోనే అత్యధిక వేగ పరిమితి నమోదు**

**మొదటి తరం 'ఆహుతి'డ్రోన్ అందుకున్నది 300కి.మీ వేగమే**

**దీని వేగం గంటకు 498కి.మీ..**

**సరిహద్దు రక్షణలో సరికొత్త విప్లవం...**

**ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం**

**బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో రూపకల్పన**



భారత రక్షణ రంగ సాంకేతికతలో హైదరాబాద్ స్టార్టప్ సరికొత్త చరిత్ర లిఖించింది. శత్రువుల డ్రోన్ దాడులను గగనతలంలోనే అత్యంత వేగంగా తిప్పికొట్టే 'ఆహుతి మార్క్--2' ఎలక్ట్రిక్ మల్టీరోటర్ డ్రోన్ ఇంటర్‌సెప్టర్‌ను అపొలియాన్ డైనమిక్స్(డిఫెన్స్ స్టార్టప్ కంపెనీ)తయారు చేసింది. ఈ డ్రోన్ గంటకు 498 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకొని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరును అధికారికంగా నమోదు చేసుకుంది. తద్వారా దక్షిణ ఆసియాలోనే అత్యధిక వేగ పరిమితిని నమోదు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో ఈ స్టార్టప్ 2025లో ప్రారంభమైంది. సంస్థ వ్యవస్థాపకులు జయంత్ ఖత్రి, శౌర్య చౌదరి నేతృత్వంలో ఈ సాంకేతికత రూపుదిద్దుకుంది. అమన్ విరానీ, మానస్ విచారే, ఇషాన్ సూరిలతో కూడిన ప్రతిభావంతమైన బృందం ఈ రికార్డు స్థాయి డ్రోన్‌ను రాత్రింబగళ్లు కష్టపడి అభివృద్ధి చేసింది. ముఖ్యంగా హై--స్పీడ్ డ్రోన్ పైలట్ అయిన అమన్ విరానీ ఈ డ్రోన్ ప్రయోగాత్మక పరీక్షల్లో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.

### పాత రికార్డులు బద్దలు..

గతంలో భారతదేశంలో మల్టీరోటర్ డ్రోన్ల గరిష్ట వేగం గంటకు 325 కిలోమీటర్లుగా నమోదైంది. అయితే ఆహుతి మార్క్--2 ఆ పాత రికార్డును భారీ వ్యత్యాసంతో అధిగమించింది. 2025లో రూపొందించిన మొదటి తరం 'ఆహుతి' డ్రోన్ గంటకు 300 కిలోమీటర్ల వేగాన్ని మాత్రమే అందుకోగలిగింది. కేవలం ఒకే సంవత్సరంలో ఈ బృందం పాత నమూనాను పూర్తిగా ప్రక్షాళన చేసి, సరికొత్త సాంకేతికతతో పునర్నిర్మించింది. దీనివల్ల డ్రోన్ వేగం ఏకంగా 66 శాతం పెరిగి గంటకు 498 కిలోమీటర్లకు చేరుకుంది. దక్షిణ ఆసియాలోనే ఇంతటి వేగవంతమైన మల్టీరోటర్ డ్రోన్ మరొకటి లేదని కంపెనీ చెబుతోంది. డ్రోన్ ఇంటర్‌సెప్టర్ అంటే శత్రువుల డ్రోన్లను గాల్లోనే గుర్తించి, వాటిని అడ్డుకుని, నాశనం చేసే ఒక అధునాతన రక్షణ వ్యవస్థ. సరళంగా చెప్పాలంటే డ్రోన్‌లను వేటాడే మరో డ్రోన్ లేదా మిస్సైల్ అన్నమాట.

### యుద్ధ వ్యూహాలలో మార్పులు..

ప్రస్తుత ఆధునిక యుద్ధాలలో తక్కువ ఖర్చుతో కూడిన 'షాహెద్'రకానికి చెందిన డ్రోన్ల వినియోగం విపరీతంగా పెరిగింది. ఇటువంటి చౌకబారు శత్రు డ్రోన్లను ఎదుర్కొనేందుకు లక్షల రూపాయల విలువైన ఖరీదైన క్షిపణులను ఉపయోగించడం ఆర్థికంగా భారం అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగానే అపొలియాన్ డైనమిక్స్ ఈ అత్యాధునిక ఇంటర్‌సెప్టర్‌ను తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తెచ్చింది. శత్రువుల దాడిని తిప్పికొట్టడంలో వేగమే అత్యంత కీలకమని, గంటకు 498 కిలోమీటర్ల వేగంతో తాము ఏ రకమైన వైమానిక ముప్పునైనా సమర్థవంతంగా అడ్డుకోగలమని సంస్థ వ్యవస్థాపకులు ధీమా వ్యక్తం చేశారు.

### సైన్యానికి సరఫరా..

ఈ అసాధారణ వేగాన్ని అందుకోవడానికి డ్రోన్ ఫ్రేమ్, ప్రొపల్షన్ వ్యవస్థ, మోటార్ల అమరికను సుమారు పది సార్లు పునఃసమీక్షించి మార్పులు చేశారు. ఈ డ్రోన్ ప్రయాణించే సమయంలో ఒకేసారి 400 యాంపియర్ల విద్యుత్ ప్రవాహాన్ని గ్రహిస్తుంది. ఇదే దీని వేగానికి ప్రధాన కారణం. భారత సైన్యం సహకారంతో బాబినా, గోపాల్‌పూర్ వంటి సైనిక ఫైరింగ్ కేంద్రాలలో ఈ వ్యవస్థలను విజయవంతంగా పరీక్షించారు. ఇప్పటికే ఈ సంస్థ భారత సైన్యానికి గంటకు 300 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే కామికేజ్ డ్రోన్లను సరఫరా చేసింది.

### క్రూజ్ క్షిపణి లక్ష్యంగా..

ప్రమాదకర సరిహద్దు ప్రాంతాలలో మానవ రహిత వ్యవస్థలను ఉపయోగించడం ద్వారా సైనికుల ప్రాణాలను కాపాడటమే కంపెనీ ముఖ్య ఉద్దేశం. అగ్ని క్షిపణి కార్యక్రమానికి మాజీ ప్రోగ్రామ్ డైరెక్టర్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ ఎం.రామ మనోహర బాబు ప్రస్తుతం ఈ సంస్థ సలహా మండలిలో సేవలందిస్తున్నారు. ఈ సంస్థ 2032 నాటికి వేలాది కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగల భారీ పవర్ క్రూజ్ క్షిపణి ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# మన వెన్నంటి చిన్నికృష్ణుడు...

లోక కల్యాణం కోసం శ్రీహరి ధరించిన దశావతారాలలో రామావతారం తర్వాత మళ్లీ అంతటి పరిపూర్ణమైన అవతారం శ్రీ కృష్ణావతారమే. 'కృష్ణస్తు భగవాన్ స్వయం".... అని శ్రీమద్భాగవతం శ్రీ కృష్ణుడే భగవంతుడు అని చెబుతుంది. శ్రీ కృష్ణ భగవానుడి లీలల గురించి ఎన్నిసార్లు చెప్పుకున్నా.. ఎంత విన్నా భక్తుడి హృదయం పరవశిస్తూనే ఉండటం విశేషం. మన జీవితాలను, సమస్త కర్మలను దేవదేవుడు అయిన శ్రీ కృష్ణ పరమాత్మకు పునరంకితం చేయమని కృష్ణాష్టమి పర్వదినం మనకు గుర్తు చేస్తుంది. శ్రీ నందన నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష బ్ఋతువు శ్రావణ బహుళ అష్టమి రోహిణీ నక్షత్రం నాలుగో పాదాన గురువారం నాడు అర్ధరాత్రి యదువంశంలో దేవకీ వసుదేవులకు స్వయంగా శ్రీ మహావిష్ణువే కృష్ణుని గా జన్మించాడు.

### అందరికీ అన్నీ తానే అయి....

మన పురాణాలలోను, తాత్విక గ్రంథాలలోను, జనబాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యంలోను, ఆచార పూజాసంప్రదాయాలలోనూ కృష్ణుని చిలిపి బాలునిగాను, పశు వులకాపరి గాను, రాధా మనోహరునిగాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువుగాను, గోపికల మనసు దోచుకున్నవాడిగాను, యాదవరాజుగాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతిగాను, భగవద్గీతా ప్రబోధకునిగాను, తత్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజనీతిజ్ఞునిగానూ... ఇలా అనేక విధాలుగా శ్రీ కృష్ణుని చిత్రీకరిస్తుంటారు. అంతేకాదు, శ్రీ కృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం గురించి ఎన్నో విధాలుగా చదువుతుంటాం. అయినా ఆ కృష్ణుని గురించి తెలుసుకోవలసిన విశేషాలెన్నో ఉంటూనే ఉంటాయి.

### వెన్న దొంగ ఎందుకయ్యాడు?

చిన్ని కృష్ణుడు చిలిపి కృష్ణునిగానూ, వెన్న దొంగగానూ పేరు పొందాడు. అలా వెన్న ముద్దల దొంగతనంలో దేవరహస్యం ఏమంటే... వెలుగుకు, విజ్ఞానానికి సంకేతమైన వెన్న, చీకటికి, అజ్ఞానానికి సంకేతమైన నల్లని కుండలలో ఉండేది, తన భక్తుల మనసులోని అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును నింపడం కోసమే కన్నయ్య వెన్న తినేవాడని భాగవత లీలలు



చెబుతున్నాయి.

**నీవే తల్లివి దండ్రివి**
**నీవే నా తోడు నీడ! నీవే సఖుడా**
**నీవే గురుడవు దైవము**
**నీవే నా పతియు గతియు! నిజముగ కృష్ణా!**
**స్మార్తులు తిథితో పండగ జరుపుకుంటే, వైష్ణవులు నక్షత్రమే ప్రధానంగా తీసుకుంటారు.**

### ఎలా జరుపుకోవాలంటే...

కృష్ణాష్టమి రోజు సూర్యోదయానికి ముందే నిద్ర లేచి, తలస్నానం చేసి శుభ్రమైన వస్త్రాలను ధరించాలి. తర్వాత ఇంటిని, పూజామందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ, గుమ్మానికి తోరణాలు అలంకరించి పూజామందిరంలో ముగ్గులు వేయాలి. ఇక ఈ పర్వదినాన పగలంతా ఉపవాసం ఉండి భాగవత పురాణాన్ని లేదా శ్రీ కృష్ణ లీలలను పారాయణ చేస్తూ గడుపుతారు. సాయంత్రం వేళ విధి విధానాలతో శ్రీ కృష్ణుని పూజిస్తారు. అనంతరం ఈ మాసంలో లభించే పళ్ళు, శొంఠి, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడలను నైవేద్యం పెడతారు. రాత్రి కాగానే ఊయలలు కట్టి అందులో శ్రీ కృష్ణ విగ్రహాల్ని పవళింపజేసి ఊపుతూ పాటలు, కీర్తనలు పాడతారు. వీధుల్లో ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అనీ పిలుస్తారు.

### వేణుమాధవుడు...

కృష్ణుడు వేణువును విడిచి పెట్టి క్షణం కూడా ఉండలేదు. వేణువు, మాధవుల అనుబంధం ఎంత గొప్పదంటే... చివరకు గోపికలు కూడా వేణువును చూసి అసూయపొందారు. కృష్ణుడు తమ కన్నా వేణువునే ఎక్కువగా ఆదరిస్తున్నాడని అలిగారు. చివరికి అందరూ కలిసి నువ్వంటే కృష్ణుడికి ఎందుకంత ఇష్టమని వేణువుని అడిగితే.. 'నన్ను నేను గోపయ్యకు అర్పించుకున్నాను. నాలో ఏమీ లేదు. అంతా డొల్ల' అని చెప్పిందట వేణువు. నిజమే కదా! వేణువు అంటే, పరిపూర్ణతకు చిహ్నం. తన మనసులో ఏ మాలిన్యమూ, భావమూ, వికారమూ లేదు. తన సర్వస్వాన్నీ పరమాత్మకు అర్పించుకుంది. నేను, నాది అనే భావాలు వేణువుకు లేవు. ఏది తనదో అదే పరమాత్మకు ఇచ్చేసింది. ఇప్పుడిక వేణువు, మాధవుడు ఇద్దరు కాదు... వేణుమాధవుడు మాత్రమే.

# చేతులు కాలాక.. ఆకులు పట్టుకుంటున్న నేపాల్!

హిమాలయాల కొండల్లో.. సునామీ విరుచుకుపడిన వరద నేపాల్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. మంచు, మట్టి, రాళ్లతో ఉప్పొంగిన వరద ప్రవాహం గ్రామాలను, రహదారులను, వంతెనలను మింగేసింది. వెయ్యిమందికిపైగా ప్రాణాలు కోల్పోగా.. వారం గడిచినా కూడా వేలాది మంది ఆచూకీ ఇంకా తెలియడం లేదు. ఇంతటి విపత్తు తర్వాత ఇప్పుడు నేపాల్ కళ్లు తెరిచింది. మరోసారి ఇలాంటి ముప్పు ఎదురైతే కనీసం కొన్ని నిమిషాల ముందైనా ప్రజలను అప్రమత్తం చేయాలని చర్యలు మొదలుపెట్టింది. ఆగష్టు 26న సంభవించిన ఆకస్మిక వరదలపై చైనా తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదనేది నేపాల్ ప్రధాన ఆరోపణ. అయితే తాము సకాలంలోనే స్పందించామని చైనా ఆ ఆరోపణల్ని తోసిపుచ్చింది. ఈ తరుణంలో రసువా జిల్లాలో ఎక్కడైతే వరద ముంచెత్తిందో.. అక్కడే కొత్తగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నేపాల్ నిర్ణయించింది. చైనా సరిహద్దుకు సమీపంలోని టిమురే ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం, నదుల ఉద్ధృతి వంటి ప్రమాదాలను ముందుగానే గుర్తించేందుకు సీస్మిక్ సెన్సర్లు, కెమెరాలు ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు ఉపగ్రహ ఆధారిత వీఎస్ఏటీ (ఌూాు) కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానుంది.

### పాత వ్యవస్థ ఏమైంది?

ఇక్కడే అసలు వైఫల్యం బయటపడుతోంది. గతంలోనూ ఆ ప్రాంతంలో వరదలు, నదీ ప్రవాహాన్ని పర్యవేక్షించే వ్యవస్థ ఉంది. అయితే ఆగస్టు 26న సంభవించిన భారీ వరదలో పలు పర్యవేక్షణ కేంద్రాలు, గేజ్‌లు కొట్టుకుపోయాయి. చైనా సరిహద్దుకు సమీపంలోని కనీసం నాలుగు గేజింగ్ స్టేషన్లు దెబ్బతిన్నాయి. దీంతో ప్రమాదాన్ని గుర్తించి సకాలంలో సమాచారం అందించడంలో వ్యవస్థ విఫలమైంది.

### మొబైల్ నెట్‌వర్క్ పోయినా..

కొత్త వ్యవస్థలో వీఎస్ఏటీని కీలకంగా ఉపయోగించనున్నారు. భారీ విపత్తుల సమయంలో మొబైల్ నెట్‌వర్క్‌లు, ఇతర కమ్యూనికేషన్ వ్యవస్థలు పనిచేయకపోయినా.. ఉపగ్రహం ద్వారా పర్యవేక్షణ కేంద్రాలు అధికారులతో అనుసంధానంలో ఉండేలా దీన్ని ఏర్పాటు చేయనున్నారు. నదీ ప్రవాహం పెరుగుతున్నట్లు గుర్తిస్తే.. ఆ




సమాచారాన్ని అధికారులకు చేరవేసి, ప్రజలకు ఎస్ఎంఎస్ హెచ్చరికలు పంపేలా వ్యవస్థను రూపొందించనున్నారు.

### ఇంకా 4 వేల మంది మిస్సింగ్

ఆగస్టు 26న నేపాల్-చైనా సరిహద్దు ప్రాంతంలో సంభవించిన భారీ వరదకు నేపాల్ తీవ్రంగా నష్టపోయింది. రెండు దేశాల్లో కలిపి కనీసం 1,114 మంది మరణించగా.. దాదాపు 4 వేల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధిక మరణాలు నేపాల్‌లోనే నమోదయ్యాయి.

### 41 నిమిషాల ఆలస్యం.. ప్రాణాల మీదకు

ఈ విపత్తులో హెచ్చరిక వ్యవస్థ వైఫల్యం ఎంత తీవ్రంగా ఉందో ఒక అంశం స్పష్టం చేస్తోంది. వరదకు దారితీసిన మంచు, రాళ్ల విరిగిపాటు ఉదయం సంభవించినప్పటికీ.. అధికారిక హెచ్చరిక ప్రజలకు చేరేసరికి దాదాపు 41 నిమిషాలు గడిచిపోయాయి. ఇలాంటి కొండ ప్రాంతాల్లో 10--15 నిమిషాల ముందస్తు సమాచారం కూడా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కీలకంగా మారుతుంది.

### చైనాతో మరింత డేటా షేరింగ్

ఇకపై చైనాతోనూ విపత్తు సమాచారాన్ని మరింత వేగంగా పంచుకునే దిశగా నేపాల్ అడుగులు వేస్తోంది. హిమనదుల కదలికలు, నీటి మట్టాలు, సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పడే ప్రమాదకర పరిస్థితులపై రియల్‌టైమ్ సమాచారాన్ని పొందేందుకు సహకారం పెంచుకోవాలని భావిస్తోంది. ఇప్పటికే చైనా ఉపగ్రహ చిత్రాలు, నీటి మట్టం--ప్రవాహ సమాచారం, ఎగువ ప్రాంతాల్లో ఏర్పడిన ప్రమాదాలపై వివరాలను పంచుకున్నట్లు సమాచారం.

### కొన్ని నిమిషాలైనా.. ప్రాణాలు కాపాడొచ్చు!

కొత్త వ్యవస్థ వల్ల భారీ విపత్తును పూర్తిగా అడ్డుకోవడం సాధ్యం కాకపోవచ్చు. కానీ ప్రమాదాన్ని కొన్ని నిమిషాల ముందే గుర్తించి హెచ్చరికలు పంపగలిగితే.. ప్రజలను, సరిహద్దు సిబ్బందిని, సహాయక బృందాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుంది. అందుకే ఈసారి జరిగిన ఘోర వైఫల్యం తర్వాత నేపాల్ హడావుడిగా పాత వ్యవస్థ స్థానంలో కొత్త సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.. వందల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. ఇప్పుడు మాత్రం మరో విపత్తు వచ్చినప్పుడు హెచ్చరించేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. అందుకే 'చేతులు కాలాక.. ఆకులు పట్టుకుంటున్న నేపాల్' అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

